Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 15-12-42 * No. 229

ప్రజలందరికీ స్వపరిపాలనము యేర్పడవలెను

ప్రాచీ ప్రతీచీ భేదముండరాదు

రూజ్వెల్టు అధ్యక్షునకు అమెరికా ప్రముఖుల విజ్ఞప్తి

వాషింగ్టను (కేబిలుద్వారా)

ప్రపంచంలో కలకాలం శాంతి యేవిధంగా న్యాయబద్ధమైంది యేర్పడుతుందో అందుకవసరమైన ఆర్థికసిద్ధాంతములతో గూడిన ఒక కార్యక్రమమును మిత్రమండలి రాజ్యములు అనుసరింప దగినదానిని 75 మంది ప్రముఖులు స్త్రీ పురుషులు, గ్రంథకర్తలు, ఆర్థికవేత్తలు, కార్మికులు, మత నాయకులు ఒక విజ్ఞప్తిపూర్వకముగ రూజ్వెల్టు అధ్యక్షునకు కాంగ్రెసుకు సంపిరి.

ఈమెమోరాండం క్రిందివిధముననున్నది:—

విజ్ఞానవికాసమునకును, ఆత్మాభివృద్ధికిని వ్యక్తిగతహక్కులను మానవగౌరవమును, స్వాతంత్ర్యమును రక్షించుటవసర మనియు, ఈ ఆశయములకై ప్రయత్నింపవలెననియు అమెరికా ప్రజలు అంగీకరించుచున్నారు. వివిధజాతులను బంధించు మంచి, ఆచరణీయ మగు ఆర్థికవిధానము పై నాధారపడియున్నప్పుడే, ఒక దేశమునుండి మరియొక దేశమునకు సరుకులు, ఆహారము, మున్నగు ముఖ్యపదార్థములును, భావములును వెళ్లి వీలున్నప్పుడే, పెట్టుబడి ద్రవ్యమును పనివారిని పూర్తిగా వినియోగించుకొను నవకాశ మున్నప్పుడే యిట్టి ఆశయములు ఫలవంతమగునని మేము నమ్ముచున్నాము.

అట్లాంటిక్ ఛార్టరు

అట్లాంటిక్ ఛార్టరు ప్రపంచప్రజలందరికిని వర్తించును. యుద్ధానంతరము అమెరికా సం॥ రా॥ములు యితర దేశములన్నిటితోను కలసి కార్మికుల స్థితిని బాగు చేయవలెననియు సాంఘికభద్రతకై ప్రయత్నములు గావింపవలెననియు, సమానప్రతిపత్తిపై నందరికిని ప్రపంచవాణిజ్యము, ముడిపదార్థములు లభించు నవకాశము కలిగింపవలెననియు, అవసరమగు ఇతర ఆర్థిక కట్టుబాటులు చేయవలెననియు, అట్లాంటిక్ ఛార్టరు స్పష్టము చేయుచున్నది. అరువు-కవులు బిల క్రింద అమెరికా సం॥ రా॥ల వారు యితర మిత్రమండలి రాజ్యములతో గావించుకొన్న ఆర్థిక ఒడంబడికలు యుద్ధానంతరము శాంతి యేర్పడినప్పుడు మిత్రమండలివారు రవలంబింపదగిన ఆర్థిక పునర్నిర్మాణ కార్యక్రమమునకు దారి జూపుచున్నది. ప్రపంచమునందలి అన్ని దేశములవారితో కూడిన 'అంతర్జాతీయ ఆర్థిక సమితి' నేర్పరుచు సూచనను అమెరికా ప్రజలు విచారించి, ఆమోదింపవలెనని మేము సలహా నిచ్చుచున్నాము.

ప్రాక్ పశ్చిమ ఖండములకు భేదముండరాదు

ప్రాక్ పశ్చిమ ఖండములకు, అట్లాంటిక్‌కు పెసిఫిక్‌కు భేద మేమియు చూపరాదు. సాధ్యమైనంత త్వరలో ప్రతిదేశము వారు స్వపరిపాలన మేర్పరుచుకొనుటకు అనుమతించి, ప్రోత్సహింపవలెను. ఎవ్వరును, జయించినవారుగాని, ఓడినవారుగాని, సామ్రాజ్యాధికారము నెరపుట మా కెంత మాత్రము యిష్టము లేదు. న్యాయధర్మములపై నాధారపడునట్టియు, స్థిరమగు శాంతికి సాధనభూత మగునట్టి ప్రపంచసాంఘిక వ్యవస్థ నేర్పరుచుట కవసరమైనంత స్వాతంత్ర్యము అందరికిని యిచ్చుట మా అభిమతము.

మేజస్ట్రేటుకుగాని, జిల్లా కలెక్టరుకుగాని తెలుపవలెను. సంస్థానములలో రెసిడెంటుకుగాని, పొలిటికల్ యేజెంటుకుగాని తెలుపవలెను. దీనిలో వివరముల నన్నిటిని పూర్తిగా వ్రాయవలెను. తేదీలను గంటలను కూడ వేయవలెను. సాక్షుల స్టేటుమెంటులను, వారి పేర్లను, అడ్రసులనుకూడ తెలుపవలెను.

జిల్లా మేజస్ట్రేటుకు సంతృప్తి కలిగినచో అతడు సాధ్యమైనంత త్వరలోనే ఆమనుష్యునకు బహుమతి మొత్తము నిచ్చివేయును. ఆనేజెంటులమీద కేసుచేయబడి న్యాయస్థానములలో విచారణ జరుగును. ఆవిచారణలో వారు తీర్పు చెప్పెదరు. ఆతీర్పులో బహుమానము నియ్యవచ్చునని వారు వ్రాసెదరు. అటుపిమ్మటనే బహుమాన మియ్యబడును.

ఎంతమొత్తమును బహుమానముగా నియ్యదగినదియును సివిలు మిలిటరీశాఖల అధికారులే నిర్ణయించెదరు. (అ. ప్రె.)

లావాలు బర్లిను ప్రయాణం

న్యూయార్కు, డిశంబరు 14:—

లావాలు బర్లినుకు ఈవారంలో పోవుననియు, జర్మనీకి విచీ ప్రభుత్వం చేయగల సహాయమును స్పష్టముగా వెల్లడించుననియు విచీను ండి వార్తలు వచ్చినవి.

మడగాస్కరు పరిపాలనము

జనరల్ డీగాలవశము గావింపబడును

బ్రిటెనుకునుస్వతంత్రఫ్రెంచివారికిని ఒడంబడిక

లండన్, డిసెంబరు 14:—

మడగాస్కరు సివిల్ పరిపాలనము జనరల్ డీగాలవశము గావింపబడునని అధికారరీత్యా ప్రకటన జరిగినది.

ఇందు విషయమై బ్రిటను, పోరాడుచున్న ఫ్రెంచిప్రభుత్వము కలిసి నేటిరాత్రి ఈక్రింది ప్రకటన గావించెను.

మడగాస్కరు విషయమై బ్రిటిషుప్రభుత్వమువారికిని ఫ్రెంచి నేషనల్ కమిటీవారికిని జరుగుచుండిన రాయబారముల మూలకముగా ఒడంబడిక కుదిరినది. ఈ ఒడంబడికలో నేడు, అనగా డిసెంబరు 14 తేదీ, ఈడెను, డీగాలుగారల సంతకము చేసిరి. ఒడంబడిక షరతులు ఈ క్రిందివిధముగా నున్నవి. (1) ఈ ద్వీపమునకు జనరల్ లెజెంటిల్ హోముగారు రాగానే, మరియు ఫ్రెంచి నేషనల్ కమిటీవారిచే నియమింపబడిన హైకమిషనరు క్రింద మెడగాస్కరులోను, మెడగాస్కరు క్రిందనున్న ప్రదేశములలోను ఫ్రెంచి సార్వాధిపత్యమునకు యేర్పాటులు జరుగగానే ఈ ద్వీపమును వశపరుచుకొన్న మీదట బ్రిటిషువారేర్పరిచిన తాత్కాలిక సైనిక పరిపాలనము అంతమగును. (2) ద్వీపరక్షణకును, అవసరమగుచో యితర రంగములలో మిత్రమండలి వారితో కలిసి పోరాడుటకును ఫ్రెంచి హైకమిషనరు మెడగాస్కరునందలి ఫ్రెంచి సేనలను సాధ్యమైనంత త్వరగా పునర్నిర్మింపవలెను. ప్రస్తుతము మెడగాస్కరునందలి బ్రిటిషుసైనికాధికారి ద్వీపరక్షణకు బాధ్యుడుగా నుండును.

మాజీనాభా మహారాజు

మదరాసు, డిశంబరు 14:—

మాజీనాభా మహారాజు నిన్నరాత్రి కొడైకెనాలులో చనిపోయారని సమాచారం తెలిసెను.



ఎల్ అగీలావద్ద జర్మను అపజయం

మిసురాటవైపుకు రోమెలుసేనల తిరోగమనం

పారిపోవుచున్న జర్మనుసేనల బీభత్సదృశ్యం

లండను, డిసెంబరు 14:—

నేడు ఉదయం లిబియా యుద్ధరంగంలోని రూటరు వర్తమాన ప్రతినిధి రేడియోలో 16 భాషలలో ఎల్ అగీలావద్ద బ్రిటిషుసేనలు జయించెనని ప్రకటించెను.

జర్మనుల ఆక్రమణలో నున్న రాజ్యాల కన్నింటికీ యీ వార్త అర్థమగునట్లుగా అయారాజ్యాల భాషలలో ప్రకటింపబడెను.

గతరాత్రి ప్యారిసునుండి జర్మను విశ్వమంగున్న రేడియోద్వారా ఎల్ అగీలావద్ద యుద్ధము అతిభీకరంగా జరుగుచున్నదని తెలుపబడెను.

జర్మనుసేనల తిరోగమనం

కెయిరో, డిసెంబరు 14:—

ఎల్ అగీలానుండి చాలాదూరము వెనుకకు రొమెలుసేనాని తన జర్మనుసేనలను వెనుకకు మరలించి పారిపోయెను. ఈ ప్రాంతంలో "వాడీ" అనబడు ఉదకము లభించే వాడీకూపప్రదేశములు కలవు. ఈ ప్రదేశములను పట్టుకొనుటకై బ్రిటిషుసేన ముందుకు సాగిపోవుచుండగలదు. ఆ ప్రదేశములను పట్టుకొనకుండ జర్మనులు పోరాడుచుండగలరు.

మిసురాటా

రొమెలుసేనానియొక్క జర్మనుసేనలు మిసురాటావైపుకు పారిపోయినవి. ట్రిపోలీకి తూర్పుగా 120 మైళ్లలో ఆప్రదేశం ఉంది. మొదటి వాడీపేరు బిఆయర్. ఇది ఎల్ అగీలాకు పశ్చిమంగా 200 మైళ్లలో ఉంది. దానికి మరొక 80 మైళ్లు పశ్చిమంగా జంజం అను మరొకవాడికలదు. మిసురాటాకు దక్షిణంగా ఒక పెద్దకొండలోయ వున్నది. ఈకొండలోయ మిసురాటాకు రక్షాబంధముగా ఉన్నది. లిబియాసరిహద్దునుంచి మిసురాటా వరకు గల భూప్రదేశము చాలా మిట్టపల్లములు కలదగుటవల్ల శీఘ్రంగా సేనలు ముందుకుపోజాలవు.

జర్మను-ఇటాలియను ఖైదీలు

జర్మను ఇటాలియను ఖైదీలు చాలా మందిపట్టుకోబడిరి.

వినూనపోరాటం

జర్మనుసేనలు నిన్నటి దినమంతయు వెనుకకు పారిపోవుచునేయుండెను. నిన్నటి దినమంతయు బ్రిటిషు విమానాలు వెళ్లి పారిపోవుచున్న జర్మనుసేనలపై మరఫిరంగులను బాగుచేసి కాల్చుచునేయుండెను. కొన్నిచోట్ల జర్మనువిమానాలు బ్రిటిషువిమానాలు

(2 వ పేజీ చూడుడు)

ఆహారసంఘసభ

ఢిల్లీ, డిశంబరు 14:—

వాణిజ్యశాఖసభ్యుడు ఎస్. ఆర్. సర్కారుగారి అధ్యక్షతక్రింద నేడిక్కడ ఆహారసంఘసభ ప్రారంభమయినది. సభ రేపుకూడ జరుగును. రేపు సాయంకాలముతో సభ ముగియును.

ముస్లిం లీగుతో రాజీకుదుర్చుకోడం అవసరం

అలహాబాదు సమావేశంపై సి. ఆర్. అభిప్రాయం

అలహాబాదు, డిశంబరు 14:—

నేడిక్కడ జరిగిన పౌరసభలో సి. రాజగోపాలాచారిగారు మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:—

యుద్ధంముగియుటకుపూర్వం భారతీయప్రభుత్వం

"ఈ యుద్ధము ముగియుటకు పూర్వమే యిండియాలో జాతీయ ప్రభుత్వ మేర్పడవలెను. లేనిచో మనకు మహానర్థకము కలుగక మానదు. ప్రజలు తమ నిరాశాభావమును పూర్తిగా వదలవలెననియే నేను నిరంతరమును ఘోషించుచున్నాను. దేశములో జాతీయ ప్రభుత్వ మేర్పడుటకు ప్రజలందరును దృఢసంకల్పముతో పనిచేయవలెను. అటుల చేసినచో అది తప్పక యేర్పడును. అన్నిపక్షములవారును కలసి పట్టుదలతో పనిచేసినయెడల ప్రభుత్వమువారి దృక్పథము మారితీరుతుంది. తాము యుద్ధములో మనఃపూర్వకముగా మిత్రమండలికి సహాయముచేసెదమని అన్నిపక్షములవారును కలిసి వాగ్దానము చెయ్యవలెను. దేశములో జాతీయప్రభుత్వ మేర్పడినచేగాని ప్రజలందరును మనఃపూర్వకముగా యుద్ధములో సహాయముచేయుటకు వీలుండదు. ఈ యుద్ధమును మనమేలుకొరకే భగవంతుడు కలిగించెనని మనము తెలుసుకొనవలెను. అట్టి ఆస్తికభావముతో యీనొప్పి అవకాశమునుమనము ఉపయోగించుకొనవలెను. ప్రజలలో దీక్షను బాధ్యతను వృద్ధినొందించవలెను. ప్రజలలో నశించియున్న సహజ శక్తులకు ప్రబోధమును కలిగించి వాటిని యేకీభవింపజేయవలెను. ఇదివరకే మనము చాలకాలమును వ్యర్థపరచితిమి. యుద్ధము త్వరలోనే ముగియగలదు. గనుక మనమిపుడే బాగుగా నాలోచించుకొనవలెను. ఇప్పుడు అపనమ్మకమును నిరాశయును చేళభ్ర అను

(4 వ పేజీ చూడుడు)

శత్రువుల ఏజెంట్లు

అరెస్టుచేయువారికి బహుమతులు

గమనింపవలసిన విషయాల గురించి ఇండియా ప్రభుత్వ ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 14:—

ఇండియా దొరతనమువారి ఒక ప్రకటన వేసిరి.

"బర్మానుండి మెట్టదారిని గాని స్టీమరులలోగాని విమానములు గొడుగులసుండగాని శత్రుదేశములవారి యేజెంటులు ఇండియాలో ప్రవేశించుట కవకాశములున్నవి. ఇట్టివారు యేగ్రామమునకైన వచ్చినయెడల ఆగ్రామస్థులు వెంటనే వారిని నిర్బంధములో నుంచవలెను. లేదా సమీపమునందున్న పోలీసు అధికారులకుగాని సైనికాధికారులకుగాని వెంటనే తెలియజేయవలెను. వారు వీరిని అరెస్టుచేసెదరు. ఈ రీతిగా ఒక ఏజెంటును అరెస్టుచేసినవానికి అతడు శత్రువుల యేజెంటనిగాని శత్రువులకు అధికమైన సహాయము చేయుచున్నవాడనిగాని విచారణలో నిర్ధారణయైనచో రేవేలరూ॥లవరకును బహుమాన మియ్యబడును. దీనిని గురించిన విషయములను అధికారులకు తెలియజేసినవానికి 1000 రూపాయలవరకును బహుమాన మియ్యబడును.

గమనింపవలసిన విషయాలు

ప్రజలు అధికారులకు తెలుపవలసిన విషయములు.

1. అనుమానకరముగా ఇండియాలో మారుమూల రేవులనుండి స్టీమరులలో ఎగుమతి చేయుట.

2. ఆయుధములను యుద్ధసామగ్రులను ధరించిగాని ధరించకుండగాని సముద్రతీరములలో విదేశీయుల పార్టీలు కనబడుట.

3. మిత్రమండలి విమానములు తప్ప యితరవిమానములు దిగుట, లేక కనబడుట. విమానగోడుగులలో మనుష్యులు దిగుట, సరుకులను దింపుట.

4. సముద్రముమీదగాని విమానములలోగాని భూమిమీదగాని శత్రుదేశములవారు తిరుగుచున్నజాడలు.

వార్తలను ఎవరికి తెలుపవలెను ?

ఈ విషయములను సాధ్యమైనంత త్వరలోనే అధికారులకు తెలుపవలెను. వీటి సమాచారముల నీ దిగువను తెలుపబడినవారికి తెలియజేయవలెను.

గ్రామములలో – గ్రామాధికారికిగాని పోలీసు ఆఫీసరుకుగాని.

పట్టణములలో – చేరువనున్న పోలీసు ఆఫీసరుకుగాని పోలీసు స్టేషనులోనున్నవారికిగాని.

ఈ అధికారులు వెంటనే యీ సమాచారములను చేరువనున్న పోలీసు లేక మిలిటరీ శాఖల ఉన్నతాధికారులకు తెలియజేసెదరు.

బహుమతులు

బహుమతులను బడయగోరువారు వ్రాతమూలకముగా బ్రిటిషు ఇండియాలో జిల్లా మేజస్ట్రేటుకుగాని, జిల్లా కలెక్టరుకుగాని తెలుపవలెను. సంస్థానములలో రెసిడెంటుకుగాని, పొలిటికల్ యేజెంటుకుగాని తెలుపవలెను. దీనిలో వివరముల నన్నిటిని పూర్తిగా వ్రాయవలెను. తేదీలను గంటలను కూడ వేయవలెను. సాక్షుల స్టేటుమెంటులను, వారి పేర్లను, అడ్రసులనుకూడ తెలుపవలెను.

జిల్లా మేజస్ట్రేటుకు సంతృప్తి కలిగినచో అతడు సాధ్యమైనంత త్వరలోనే ఆమనుష్యునకు బహుమతి మొత్తము నిచ్చివేయును. ఆనేజెంటులమీద కేసుచేయబడి న్యాయస్థానములలో విచారణ జరుగును. ఆవిచారణలో వారు తీర్పు చెప్పెదరు. ఆతీర్పులో బహుమానము నియ్యవచ్చునని వారు వ్రాసెదరు. అటుపిమ్మటనే బహుమాన మియ్యబడును.

ఎంతమొత్తమును బహుమానముగా నియ్యదగినదియును సివిలు మిలిటరీశాఖల అధికారులే నిర్ణయించెదరు. (అ. ప్రె.)

మద్రాసు హ్యాండ్‌లూం వీవర్సు ప్రొవిన్షియల్ కో-ఆపరేటివు సొసైటీ, లిమిటెడ్.

వారి

16 ఎంపోరియములలో

సంక్రాంతి అమ్మకములు

సొగసైన ధోవతులు, సూటింగులు, షర్టింగులు, ఆకర్షణీయమైనచీరలు, అన్నిరకముల తువాళ్లు, ప్రింటెడుబ్లౌసులు, కర్టనులు, టేబుల్‌క్లాతులు, పక్కగుడ్డలు వగైరా అమ్మబడును.

మా దుప్పట్లు వాడిచూడుడు -- అవి చాల మంచివి.

చాలకాలము మన్నును — చౌక.

అలస్యము కాకమునుపే త్వరపడుడు

1. 2/38 పైక్రాఫ్టు రోడ్, ట్రిప్లికేను, మద్రాసు.
2. 319, మెయిన్ రోడ్, రాజమండ్రి.
3. 47-48, బజార్‌వీధి, బెజవాడ
4. 11/471, మెయిన్ రోడ్, తెనాలి.
5. ట్రంకురోడ్, నెల్లూరు.
6. 440, బెంగుళూరురోడ్, బళ్లారి.
7. ఇ. కృష్ణస్వాను సత్రంవద్ద, కర్నూలు.
8. 98, లాన్ బజార్ రోడ్, నెల్లూరు.
9. 347, బజారువీధి, సేలం.
10. 15/31, బిగ్ బజార్ రోడ్, కోయంబత్తూరు.
11. బజారువీధి, మంథిరోణము.
12. 13, తేరడి కడైవీధి, తిరుచునాపల్లి.
13. మిఠాయిబజారు, కాలికట్.
14. 1, నవబత్ ఖానావీధి, మధుర.
15. స్టాల్-7, తిరువన్నేవేలి డిస్ట్రిక్టు యింపోరియంలో మ్యూజియం.
16. బి అండ్ సి మిల్సు ప్రదర్శనశాలలు, కత్తన్ బజారు, మద్రాసు.

అమెరికా రాయబారి

వివిధపక్ష నాయకులతో సంప్రదించెదరు

కలనలు జాన్సనుగారికన్న ఎక్కువ బాధ్యతల నిర్వర్తించెదరు

లండను, డిసెంబరు 14:—

లండను నందలి రాయిటర్ ప్రత్యేకవిలేఖరులలో నొకడు ఈ క్రింది విధముగా వ్రాయుచున్నాడు:—

భారతదేశము నందలి అన్ని పార్టీల నాయకులను కలిసికొని మాట్లాడుటకు తాను భారతదేశ మంతయు సంచారము గావింపనుద్దేశించుచున్నట్లు భారతదేశములో అమెరికను రాయబారిగా నియమింపబడిన విలియం ఫిలిప్సుగారు నాతో చెప్పిరి. భారతదేశములో ఆయన కొన్నాళ్లుమాత్ర ముండెను. భారతదేశ సమస్యల విషయమై ఆయనకు యేమియు తెలియదు. వానిని తెలిసికొనుటకు ఆయన ప్రయత్నించును. భారతదేశములో తన విధులను నిర్వర్తించుటకు ఆయన ఉత్సాహముతో నున్నాడు. మా రాయబారవర్గము కొన్నాళ్ల పాటు భారతదేశములో నుండునా యని నే నడుగగా, కొంతకాలముపాటుండు ననియే ఆయన చెప్పెను. తనకు ఆర్గురు రాజ్యాంగ కార్యదర్శులుండురనియు, ఢిల్లీలో తమ వసతికై ఇండియా ప్రభుత్వము వారు 'కొచ్చిన్ హౌసు' తమ కిచ్చుచుండిరనియు ఆయన చెప్పెను. భారత దేశ నాయకులతో అనుకూల సంబంధము లేర్పరచుకొనుట మాత్రమేగాక, భారత దేశమునందలి అమెరికను సంస్థల పనిని ఆయన సమన్వయము చేయును. అరువు- కవులు బిల్లు సందర్భములో వచ్చిన కర్నల్ జాన్సన్ పనులకంటె తన పనులు ఎక్కువగా నుండునని ఫిలిప్సుగారు చెప్పిరి. అమెరికను సైనిక సలహాదారు మేజర్ హెప్నర్‌గారు ఫిలిప్సుగారితో సంచారము చేయును, ఢిల్లీ రాయబారవర్గ సిబ్బందిలో నొకరుగా నుండును.

అనుకూలభావమునకు తోడ్పడును

లండను, డిసెంబరు 14:—

విలియమ్ ఫిలిప్సుగారు భారతప్రతిష్టంభనివారణకై యెట్టిప్రణాళిక తీసికొనివెళ్లుట లేదని ప్రెసిడెంటు రూజువెల్టు చెప్పియుండినను, యిందువిషయమై రాజకీయబృందములవా రసేకఊహలు గావించుచున్నారు. ఫిలిప్సుగారు గొప్పగుణములు, సామర్థ్యము కలవాడగుటచేత, భారతదేశమునకును అమెరికాకును అనుకూలభావ మేర్పడుటకు ఆయన తోడ్పడు నవకాశములు కలవు.

(ప్ర. బి.)

ROYAL INDIAN NAVY Medical branch

There are vacancies in the Royal Indian Navy for Sick Berth Attendants.

This Branch of India's Navy is open to young men who have attained standard VI English, who are of good physique and between the ages of 17½ and 22 years.

Men of this branch are trained in anatomy, first aid, nursing and dispensing so as to be able to take medical charge in the absence of a doctor.

Pay on entry Rs. 40 p.m. all found, rising to Rs. 100 p.m. with extra allowances for those with special qualifications.

AFTER THE WAR. Remember, India needs more and more skilled hands in the Hospitals, Nursing Homes, Clinics and Dispensaries that are set up everywhere. More doctors need professional help. Trained Masseurs too, are always in demand.

There's sure to be a job for the ex-

R.I.N. SICK BERTH ATTENDANT

JOIN NOW

Apply to your nearest TECHNICAL RECRUITING OFFICE

Assistant Technical Recruiting Officer, Hoti House, Abbottabad.
Deputy Technical Recruiting Officer, Lal Darwaza, Mirzapur Road, Ahmedabad.
Assistant Technical Recruiting Officer, 31, Alexandra Road, Near Butchery, Ambala Cantt.
Technical Recruiting Officer, Cornwallis Barracks, Trinity Road, Bangalore.
Assistant Technical Recruiting Officer, Old Telegraph Office, Bungalow No. 39, Belgaum.
Assistant Technical Recruiting Officer, Congress Office Road, Governorpet, Bezwada.
Assistant Technical Recruiting Officer, Esplanade Maidan (North), Dhobi Talao, Bombay.
Deputy Technical Recruiting Officer, 3/4, Hay Road, Hastings, Calcutta.
Assistant Technical Recruiting Officer, Opposite Supply Depot, Campbellpore.
Deputy Technical Recruiting Officer, Trichy Road, Coimbatore.
Assistant Technical Recruiting Officer, 1, Lothian Road, Kashmere Gate, Delhi.
Assistant Technical Recruiting Officer, Bungalow No. 12, Near Bhai Band Club, Hyderabad (Sind).
Assistant Technical Recruiting Officer, Jada Road, Jhelum.
Assistant Technical Recruiting Officer, 1, Cantonment, Jullundur.
Assistant Technical Recruiting Officer, 10/1 Fowler Lines, Karachi Saddar.
Assistant Technical Recruiting Officer, 30, Davis Road, Lahore.
Technical Recruiting Officer, 22, Davis Road, Lahore.
Technical Recruiting Officer, Hazratganj, Lucknow.
Assistant Technical Recruiting Officer, Sheepshanks Road, Ludhiana.
Deputy Technical Recruiting Officer, Pudupet Lines, Mount Road P.O., Madras.
Deputy Technical Recruiting Officer, Assembly Rest House, Nagpur.
Assistant Technical Recruiting Officer, Tam Bazar Road, Narayanganj.
Assistant Technical Recruiting Officer, Exhibition Road, Patna.
Assistant Technical Recruiting Officer, Jamrud Road, Peshawar Cantt.
Technical Recruiting Officer, Staunton Road, Poona.
Assistant Technical Recruiting Officer, C/o The Administrative Commandant, Quetta.
Deputy Technical Recruiting Officer, 125, Market Road, Rawalpindi.
Assistant Technical Recruiting Officer, No. 2, Civil Lines, Sargodha.
Assistant Technical Recruiting Officer, Krishna Lodge, Near Bhed Wala Bridge, Kachehry Road, Sialkot.
Assistant Technical Recruiting Officer, Madura Road, Trichinopoly.
Assistant Technical Recruiting Officer, Bharat Building, Railway Station Road, Trivandrum.

C.R.U.69

అస్మదీయము

మార్బుల్సుతో 250 గ్రోసుల ఖాళీ సోడా 8 ఔన్సుల సీసాలు అమ్మబడును వరములకు వ్రాసి కనుగొనుడు. బి. భీమ శంకరం, కంట్రాక్టరు, విశాఖపట్టణము.

అమ్మబడును సిద్ధముగ నున్నవి

డబులురోలరు జిన్నులు 10 (Plate Brother's & Co., Ltd., Oldhason Patent 1921), వోపనగు 1, డిశార్టికే బర్లు 3, జల్లడ 1. వివరములకు:— ఎ. కృష్ణప్ప అండ్ సన్సు, కడప.

టెండరు నోటీసులు

గుంటూరులోని సెంట్రల్ ఆయుర్వేద ఫార్మసీకి 1943-44 వ సంవత్సరమునకు శాఖలకు సంబంధించిన దేశీయ మూలికలు (ఎండబెట్టి, పచ్చివి వగైరా) సప్లయి చేయుటకు, టెండర్లు పంపబడినవి. 1942 వ సంవత్సరము డిశంబరు 16 వ తేది గురువారము సాయంత్రము 4 గంటలవరకు, గుంటూరు జిల్లాబోర్డు స్పెషలు ఆఫీసరు గారిచే గాని, వారిచేత నియమింపబడిన వారిచే గాని గుంటూరుజిల్లాబోర్డు ఆఫీసులో తీసికొనబడును.

కావలసిన మూలికల జాబితాలు మరియు టెండరుపత్రములు వగైరాలను వాటిఖరీదు పోస్టేజిక్రింద ఎనిమిది అణాలు లేక పోస్టేజి బిళ్లలరూపమున పదరు మొత్తము పంపినవారికి సప్లయి చేయబడును.

గుంటూరు } స్పెషలు ఆఫీసరు,
డి॥బో॥ఆఫీసు, } జిల్లాబోర్డు, గుంటూరు.
తేది 8-12-42

వేలం నోటీసు

కాకినాడ టవును రైల్వేస్టేషనుకు చేరువలో విశాఖపురంరోడ్డుకి చేరివున్న శ్రీ లక్ష్మీ కాటను జిన్నింగు ఫాక్టరి అండ్ ప్రెసుమిల్సు, సుమారు యం. 5-40 సెంట్లు హద్దుమిన్నీ, విశాలమైనగోడవున్నలు, ఫ్యాక్టరీ బిల్డింగులతోటిన్ని 16 H. P. K. CLASS వర్కులు ఇంజను, 125 పౌనులు lbs per inch pressure తో పర్కు చేయుకొనుటకు తత్రరువుపొందిన లాంకాషైరు బాయిలరును, జిన్నులు, సదరుమిల్లుకు సంబంధించిన ఇతర సామానులు, పాతబాయిలర్లు, పాత మరమ్ము వగైరాలున్నవి 20-12-42 తేదిని మధ్యాహ్నము 12-30 లగాయతు మిల్లువద్ద వేలం వేయబడును. కొనదలచుకొన్నవారు కిటివద్దకు ఆలోగా ఆఫర్లుకూడా పంపవచ్చును, మిల్లు చూచుకొనవచ్చును. వేలరతులు రిజిస్టర్డులవద్ద తెలిసికొనవచ్చును.

యల్లాజోస్యుల దీనదయాళశర్మ,
కొప్పర్తి అనంత రామారావు,
రిజిస్టర్లు, కాకినాడ సబుకోర్టు, నెం. 22/34.
గంజాంవారివీధి, కాకినాడ.

నోటీసు

గుంటూరు సబుకోర్టులో
O. P. 32/1942.
In the matter of the Estate of Konagalla Kotiratnam
between,
పేమనరు:—కొనగళ్ల లక్ష్మీనరసమ్మ.
And
రెస్పాండెంట్లు:—1. కొనగళ్ల వెంకటచలపతిరావు, 2. సంగా రామకోటమ్మ

సదరు 8 నెంబరులోని పిటీషనరు భర్త కొనగళ్ల కోటిరత్నం కొంతకాలము డెజబ్బుచే బాధపడుచు 1-8-1941 తేదీన విలునామాను వ్రాసి 18-8-41 తేదీన మరణించినట్లు తేదీయేమి చెప్పకుండా అర్ధరాత్రి తర్వాత పోయి యింతవరకు వచ్చినది తిరిగియున్నది తెలియలేదు. ఆ కారణము సదరు కోటిరత్నము మరణించినట్లుగా నమ్మి ఆయన వలె ప్రకారం పిటీషనరు హక్కుగల్గినంతమట్టికి B సెక్షన్ క్రింద బంధించినిమిత్తమై 1-8-41 తేదీగలవిలీనము కర్సు Letters of Administration పొందు చేయవలసి వదిగానున్న లేక కోటిరత్నం బ్రతికియున్నట్లు తీర్మానించే పక్షములో ఆయన తిరిగి వచ్చువరకు లేక ఆయన మరణము నిశ్చయపరచబడువరకు గాని ఆయన తాహా ఆస్తి పత్తు పిటిషనరు తన స్వాధీనములోనే ఉంచుకుని సమస్త వాక్కులతో మేనేజు చేయుచున్నారు గాన మీ కాకీలు రాబట్టు నిమిత్తమున్న రసీదులు యిచ్చుటకు గాని మరియు ఆస్తియందు లేవలసిన పనిగా మరియు పరిహారములు కోరుచు యీ పిటిషను దాఖలుచేసి యున్నందున సదరు విషయములో యెవరికయిన యేమైన ఆక్షేపణ యుండిన 17-12-42 తేది పగలు 11 గంటలకు కోర్టులో హాజరై తెలియపర్చుకోవలెను. లేనియెడల సదరు పిటిషను ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

పి. వి. చలపతిరావు,
పిటిషనరు తరుపు అడ్వకేటు.

గంటలపంచాంగం

దిత్రిభాను నం॥ మార్గశిర శు॥ నవమి 1943 సం॥ డిసంబరు 16 బుధవారం బు॥ న ప 2-45 ఉ॥ గా ప 11-22 వర్జ్యం రా 11 22 మొ॥ 12-58 కు.

గు॥ దశమి డిసంబరు 17 గురువారం గు॥ ద ప 2-16 రే ప 11-26 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ డిసంబరు 15 తేది మంగళవారము

ఇండియా — అమెరికా

"అట్లాంటిక్ ఛార్టరు ప్రపంచంలో సమస్తప్రజలకూ వర్తిస్తుంది... ప్రాక్ప్రశ్చిమాలకుగాని, అట్లాంటికు, పసిఫికులకు గాని ఏ విధమైన భేదం వుండరాదనీ, సాధ్యమైనంత త్వరలో సమస్తమైన జాతులకూ స్వపరిపాలన ప్రసాదింపబడవలెననీ మా విశ్వాసం. విజేతలకు గాని పరాజితులకు గాని సామ్రాజ్యాధికారం అనుచితమని మేము నమ్ముతున్నాం."

అమెరికా సంయుక్తరాష్ట్రాలలోని ప్రముఖులు 75 మంది కలిసి అధ్యక్షుడు రూజ్వెల్టుగారికీ, అమెరికను కాంగ్రెసుకూ పైసూచనలతో ఒక విజ్ఞప్తిని పంపారు. వెండెల్ విల్కీగారి విమర్శనవల్ల నేమి, లూయీ ఫిషరుగారి అద్భుత ప్రచారంవల్ల నేమి, బ్రిటిషు యుద్ధాశయాలను గురించి 'లైఫ్' పత్రిక చేసిన వ్యాఖ్యనల్ల నేమి, అమెరికా దేశంలో భారతసమస్యను గురించి గొప్పప్రబోధం జరిగింది. అమెరికనులు స్వాతంత్ర్యప్రియులు. భారతదేశం బ్రిటిషువారి అధికారం కిందికి రావటమూ, అమెరికా బ్రిటిషువారి చేతులలోనుండి జారిపోవటమూ, రెండూ ఇంచుమించు ఒకేతూర్పోసంభవించినవి. అమెరికను ప్రజలు స్వాతంత్ర్యంకోసం తాము పడిన బాధలను గాని, పరరాజ్యాలపై బ్రిటిషువారికి గల మమకారాన్ని గాని అంతత్వరలో విస్మరించి వుండరు. అందువల్ల నే సామ్రాజ్యతత్వం అంటే అమెరికను ప్రజలలో చాలామందికి ఏవగింపు కలగడం కూడా సహజమే.

భారతసమస్యను గురించీ, బ్రిటిషువారి యుద్ధాశయాలను గురించీ అమెరికను ప్రజాబాహుళ్యంలో పరివ్యాప్తమైన ఈ అభిప్రాయాలనూ, ఈ శంకలనూ పోగొట్టటానికై బ్రిటిషు ప్రభుత్వంవారు అమెరికాలో తమ ఏజెంట్ల ద్వారా విశ్వప్రయత్నాలు చేస్తూవున్నారు. ఇది చాలక, తమఅడుగులకు మడుగు లొత్తటానికి ఆయత్తులైన కొందరు భారతీయులను కూడా తమతరఫున ప్రచారం కొనసాగించటానికి ఈ మధ్యనే అమెరికాకు పుత్తెంచారు. ఇన్నిపాట్లు పడినా, అమెరికను ప్రజలు భారతదేశంలో బ్రిటిషువారి చేతలను సంశయదృష్టులతోనే చూస్తున్నారు. సుప్రసిద్ధగ్రంథకర్త్రి పెర్ల్ బక్ గారు న్యూయార్కు నగరంలో నోబెల్ ప్రైజు పొందినవారియొక్క సభలో ప్రసంగిస్తూ 'ఈ యుద్ధం స్వాతంత్ర్యంకోసం జరపబడటం లేదనీ, యూరోపియన్ నాగరకతను సంరక్షించుకోటానికే ననీ, యావన్మంది ప్రజల స్వాతంత్ర్యమూ సిద్ధించనిపక్షంలో ఈ యుద్ధం రాగల మరొక యుద్ధానికి అంకురార్పణే ననీ అసందిగ్ధంగా చెప్పారు.

రూజ్వెల్టు అధ్యక్షుని ఆంతరంగిక ప్రతినిధిగనూ, భారతదేశ రాయబారిగనూ కలియట్ ఫిలిప్సుగారు నియమించబడటం ఈ సందర్భంలో గమనించదగిన విషయం. ఫిలిప్సుగా రిదివరలో రెండుమారులు సంయుక్తరాష్ట్రాలకు అండరు సెక్రటరీ ఆఫ్ స్టేటుగను, దీర్ఘకాలం ఇటలీలో అమెరికను రాయబారిగాను పని చేసినవారు. ఇదివరలో రూజ్వెల్టు ప్రతినిధిగా ఈ దేశానికే తెంచిన కలనల్ జాన్సనుగారికంటె ఫిలిప్సుగారికి ఎక్కువ అధికారాలివ్వబడినవి. రాయబారి హోదాత్రోళ్ళ, అతిశయమైన అధికారాలతో ఫిలిప్సుగారిని ఇప్పట్టున భారతదేశానికి పంపటంలో విశేష మేమీ లేదని భావించటానికి వీలులేదు. భారతసమస్యను పరిష్కరించేందుకై ఫిలిప్సుగారు ప్రత్యేక పరిణామికను దేనినిగాని సిద్ధంచేసి తీసుకు వెళ్లటం లేదని రూజ్వెల్టు అధ్యక్షుడు బహుజాగ్రత్తగా ముందే ప్రకటించినప్పటికీ, ఫిలిప్సుగారు లండనులో రాయితరు విలేఖరితో సంభాషిస్తూ, తాము భారతదేశం యావత్తూ సంచారంచేసినవిధపక్షాలకు చెందిన భారతీయులందరితోను పరిచయం చేసుకోటానికి ప్రయత్నిస్తున్నామనీ, భారతసమస్యలనుగురించి పూర్తిగా తెలుకోటానికి సంసిద్ధులమై వెళ్లుతున్నామనీ అన్నారు. నిష్పక్షపాత బుద్ధితోనూ, అధికారవర్గంయొక్క చెప్పుచేతలకు లొంగక స్వతంత్రంగానూ ఫిలిప్సుగారు భారతదేశంలోని నిజపరిస్థితిని గుర్తించి యథార్థాన్ని తమదేశస్థులకు తెలియజెప్పి తమ ధర్మం నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాము.

భారతస్వాతంత్ర్య సంపాదన ప్రధానంగా భారతీయుల స్వయంకృషిపైననే ఆధారపడి వున్నప్పటికీ, సహృదయులూ స్వాతంత్ర్యప్రియులైన పరదేశీయుల సహకార, సానుభూతులు భారతస్వాతంత్ర్యోద్యమానికి తోడ్పడగల పనటం నిస్సందేహం. ఆసియా యందలి పరాధీన ప్రజల తరఫున వెండెల్ విల్కీప్రభృతులు చేస్తున్న హితోత్కృష్టమైన కృషిని భారతీయు లెన్నటికీ మరవజాలరు. చీనా వీరనారీశిరోమణి మేడం ఛాంగ్ కై-షేక్ అమెరికాకు రావటంలో "ఆసియాఖండ ప్రజల సమస్యలను, భారతదేశప్రజలలో చెలరేగుచున్న భావవిప్లవాన్ని అమెరికనులకు తెలియజెప్పటం" ఒకవుద్దేశమై వుండవచ్చునని విల్కీగారు భావిస్తున్నారు. జాగురితమైన ఆసియాఖండం చిరకాల మిక పారతంత్ర్యంలో మునిగివుండజాలదనీ, దైవనందిన భానూదయంతోటే తూర్పుదిక్కున స్వాతంత్ర్యభానూదయంకూడా త్వరలోనే కాబోతున్నదనీ పాశ్చాత్య ప్రజలు గుర్తించెదరుగాక!

రాకపోకలు

మదరాసు, డిశంబరు 15:—

డి. యం. అమ్లన్‌దీగారు నిన్న రాత్రి బళ్లారి వెళ్లిరి.

సింహళపు ప్రధానన్యాయమూర్తి సజాన్ హోవార్డు గారు కొలంబోనుండి నిన్న చెన్నపురికి వచ్చిరి. శ్రీ కే. శ్రీనివాసన్ గారు నిన్న సాయంత్రం బొంబాయికి పత్రికాసంపాదకుల స్థాయి సంఘసభకు హాజరయ్యేందుకు వెళ్లిరి.

ఉద్యోగుల మార్పులు

కె. కె. దాసుగారు సెలవునుండి రాగానే బంగోలు సబుకలక్టరుగ నియమింపబడిరి.

మ్యూజియం

డిసెంబరు 19వ తేదీన మ్యూజియంమూసివేయబడును. డిసెంబరు 18 వ తేదీ శుక్రవారం తెరచియుండును.

ట్యూనీసియా యుద్ధము

ట్యూనిసువై మిత్రమండలి దాడికి మరల అవకాశము

జెడెయిడా మాచూరు ప్రదేశంలో అనుకూల పరిస్థితులు

ఫ్రెంచివారి సాహసకార్యములు

న్యూయార్కు, డిశంబరు 14:—

ఉత్తర ట్యూనీసియాలో జెడెయిడా మాచూరుల మధ్యగల ప్రదేశములో శత్రువు సంపు తిరుగుదాడులు రానురాను బలహీనమగుచున్నవి. కనుక ఈ ప్రదేశముమీదుగా ట్యూనిసుపై దాడి వెడలుటకు మిత్రమండలికి మరల అవకాశము ఏర్పడినది.

జెడెయిడా ట్యూనిసుకు పడమరగా నున్నది.

వే. డ్జెజ్ ఎల్ బాబును పట్టుకొనుటకు జర్మనుల దీక్ష

లండన్, డిశంబరు 14:—

ఇంకను దక్షిణమునగల మెజ్జెజ్ ఎల్ బాబును పట్టుకొనుటకు జర్మనుసేనానాయకులు సైరింగుగారు దృఢసంకల్పులైయున్నారు. కాని వారి సంకల్పము నెరవేరదు. కడచిన గురువారం ఈస్థలముపైకి వచ్చిన జర్మనులను మరలించిన ఖ్యాతి అమెరికను టాంకుదళమునకు, బ్రిటిషు కాల్బలదళములకు సమానముగా చెందవలెను. అమెరికను టాంకులు జర్మను టాంకులను బ్రిటిషు కాల్బలము, జర్మను కాల్బలమును నాశనముచేసెను.

మిత్రమండలి ధైర్యం

తమకుగల గొప్ప విమాన సహాయముతో తామిప్పుడు స్థిరపడియున్న స్థలములను ఎంతకాలమైనను నిలుపుకొనగలమను ధైర్యము మిత్రమండలివారికున్నది.

మెజ్జెజ్ ఎల్ బాబువద్ద మరొక విజయము

మెజ్జెజ్ ఎల్ బాబుకు 10 మైళ్ల ఈశాన్యమున నిన్న ఒక చిన్న శత్రుమోటారు దళమును మిత్రమండలి ఫిరంగులు నిశ్శేషమొనరించెను.

ఉభయ పక్షములు ఊరకున్నవి

ఇటీవలు తప్పితే ఉత్తర ట్యూనీసియాలో పెద్దయుద్ధము లేవియు జరుగలేదు. తమకు కలిగిన నష్టమును సర్దుకొనుటలోను, శత్రుబల మెంతయున్నదో వేనుదూసివచ్చుటలోను ఉభయపక్షములును నిమగ్నమైయున్నవి.

జర్మనుటాంకుబలము సన్నగిల్లినది

శత్రువుకు టాంకుబలము తగ్గిపోవుచున్నట్లున్నది. ఇదివరకచ్చగా బరువైన పెద్ద టాంకులను పంపుచుండెను. ఇప్పుడు తేలిక టాంకుల ననేకమును పంపుచున్నాడు. పెద్ద టాంకులలో అనేకము ధ్వంసమగుటే ఇందుకు కారణము.

దక్షిణట్యూనీసియాలో ఫ్రెంచి విజయము

దక్షిణ ట్యూనీసియాలో రెండురోజులనుండి ముట్టడించి స్ఫాక్సుకు 70 మైళ్ల పడమరగానున్న సిడిబౌజీదువద్ద ఒక ముఖ్యమగు స్థలమును ఫ్రెంచివారు స్వాధీనపరచుకొనిరి.

సిడిబౌజీదునుండి స్ఫాక్సువరకు మంచి రోడుకలదు, ఫ్రెంచివారి కత్తి తుపాకులే వారికి సిడిబౌజీదువద్ద విజయము సమకూర్చెను. నూరుమంది శత్రుసైనికులు ఖైదీలుగా పట్టుపడిరి.

ట్యూనీసియాలో ప్రవేశించిన మిత్రమండలి సేన స్వల్పమైనది

ఈజిప్టునుండి లిబియాలో ప్రవేశించినవి 7 బ్రిటిషు డివిజనులు. కనుక ఈ సేన శీఘ్రముగా విజయపరంపరను సాధింపగలుగుట సహజమే. కాని ట్యూనీసియాలో అట్లు జరుగుటకు వీలు లేదు. పని త్వరత్వరగా ముగించు సంకల్పముతో ఆల్జీరియానుండి కొద్దిపాటి మిత్రమండలి సేన త్వరితముగా ట్యూనీసియాలో ప్రవేశించెను. ఈ సేనతో నెహ్రింగు ట్యూనీసియాలో కల బలమైన జర్మను సేన నంతటిని తెచ్చి పోరు సాగించుచున్నాడు. ఇదివరకు మిత్రమండలి సేన బాగానే జవాబు చెప్పగలుగుచున్నది.

మిత్రమండలి పూర్తిగా సేనలను ఆయత్తపరచుకొనువరకు ఆల్జీరియాలో ఆగియుండవచో, ట్యూనీసియాదాటి జర్మనుసేన ఆల్జీరియాలో ప్రవేశించియుండెడిది. ఇప్పుడు ఆల్జీరియాలో యుద్ధము జరగకుండ తప్పిపోయినది. కాని ట్యూనీసియాలో మిత్రమండలికి కొలదిసేన ఉండుట లేటస్థితినిచ్చినది.

విమానదాడులు

ఉత్తర ట్యూనీసియాలో బిజర్టా ట్యూనిసు పోనీలపైనను దక్షిణ ట్యూనీసియాలో స్ఫాక్సువీదాను మిత్రమండలి విమానములు దాడిగావించెను. 5 శత్రు విమానములు నేలగూలెను.

ఫ్రెంచివిమానదళ మొకటి తయారైనది. జర్మను విమానములు పలిపిన దాడుల వల్ల ఇంతవరకు ఎన్నదగిన నష్టము కలుగలేదు.

ఫ్రెంచివారి సాహసకార్యములు

అమెరికను విమానముల సహాయముతో ఒక ఫ్రెంచి పాయుధ మోటారుశకటమును కొలది మోటారు సైకిళ్లును విజృంభించి ఒక పూర్తి ఇటాలియను సాయుధశకటముల డివిజనును ఫెయిదువద్ద ఊటుపేరు లేకుండ నాశనము చేసెను.

స్ఫాక్సు-సువాలమధ్య జర్మను సేనల నెక్కించుకొనివచ్చుచున్న రైలును, రైలు మార్గమునిమీద మందుసుండ్లుంచుటవల్ల ఫ్రెంచివారు ధ్వంసము గావించిరి.

బూనా మిత్రసేనలచే ఆక్రమింపబడెను

సహాయమంపుకొనుటకు శత్రులతుది ప్రయత్నం భగ్నమొనర్పబడినది

మిత్రసేనాధికారుల ప్రకటన

లండను, డిశంబరు 15:—

మెకార్థరు సేనానియొక్క సైన్యములు బూనాను పూర్తిగా నాక్రమించుకొనినవని పసిఫిక్ ప్రాంతమందలి మిత్రమండలి సైనికకార్యాలయమువారు అధికారరీత్యా ప్రకటించిరి.

దీనితో, న్యూగినీ దీవియందలి ఆగ్నేయ భాగమగు 'పాపువా' ప్రాంతమంతయును గూడ మరల ఇపుడు మిత్రమండలి స్వాధీనమునకు వచ్చినది. జపానీయులచే ఆక్రమించుకొనబడిన మిత్రదేశములలోని, విశాలమగు భూభాగమును మిత్రమండలి తిరిగి గెల్చుకొనగల్గుట కిదియే ప్రథమము.

సప్లయిల సంపుకొనుటకు శత్రు తుదిప్రయత్నం

పసిఫిక్ సైనిక కార్యాలయము వారు యుద్ధవివరముల గురించి ఈ క్రింది ప్రకటనను గావించిరి.

బూనా:—బూనా గ్రామమును మిత్రసేనలు 14 వ తేదీ వుదయం 10 గంటలకు ఆక్రమించుకొనినవి. అంతకు పూర్వము మన సేనలు, బూనాను దారుణమగు శతఘ్నిగుండ్లవర్షమునకు గురిచేసి, వెంటనే పదాతిదళములతో నెదిర్చెను. శత్రువు ప్రాంతమునందలి తమ సేనలకు సహాయము సంపుటకుగాను, రెండు యుద్ధనౌకలసహాయముతో ప్రయత్నించెను. అవి, మంచార్యిటు మిసి ప్రాంతములలో సప్లైల దింపుటకు ప్రయత్నించెను. కాని మన విమానములా నౌకలను, సైనికుల దింపుచున్న చిన్నకర్రబోయిలను బాంబులతోను మరఫిరంగులతోను దారుణమగు అగ్నివర్షమునకు గురిచేసి, ఆ బోటులలో చాలభాగము ముంచివేసెను. నీళ్లలోపడిన సైనికులు కొందరు ఈదుకొని తీరమును చేరుటకు ప్రయత్నించిరి. వారి సప్లయిలు అగ్నిజ్వాలల కాహుతియైనవి. శత్రువిమానముల తరిమివేయుటకు ప్రయత్నించెను గాని, ఉపయోగము లేకపోయెను. ఒక శత్రువిమానము పడగొట్టబడెను. మిగిలినవి పారిపోయెను.

ఎల్ ఆగీలా వద్ద జర్మను అపజయం

(1 వ పేజి తరువాయి)

యుద్ధంచేసెను. 6 జర్మను విమానాలు పడగొట్టబడెను. రెండు జర్మను విమానాలు చెడగొట్టబడెను.

ఈవిధంగా బ్రిటిషు విమానాలు పారిపోవుచున్న జర్మనులపై ఫిరంగులను కాల్చుచుండగా, వెనుకవైపు మెర్సా బ్రెగా వద్ద జర్మనులు అదివరకు బందోబస్తుచేసిన దుర్గమస్థానములవద్ద మిగిలియున్న జర్మను సేనపై బ్రిటిష్ సేన పోరాటంసాగించెను. బ్రిటిష్ విమానాలు నొఫీలిగూమీద బాంబులు వేసెను.

తిరోగమనం

బ్రిటిష్ సేనలు మెర్సాసూసెయో చీస్ వద్ద ముందుకు చొచ్చుకొనిపోగానే జర్మను ఆఫ్రికాసేన వెనుకకుమారిపోవులుపాగించెను. మెర్సాబ్రెగాకు దక్షిణంగా వెడసూయెడాకలదు. అచట జర్మనుసేన కలదు. ఆజర్మను సేనమీదకు బ్రిటిషుసేనవచ్చి ఆవరించుటలుగా కన్పించెను. అందువల్ల జర్మనుసేన భయపడి పారిపోయెను.

జర్మనుసేనలు యీ రీతిగా పారిపోవుచుండినందువల్ల ట్రిపోలిటానియాలో పెద్ద పోరాటమేమియు జరుగలేదు.

ట్రిపోలిటానియాను జర్మనులు పూర్తిగా విడిచివెట్టగలరు

రూటరు సైనికవ్యాఖ్యాత ఇట్లు వ్రాయుచున్నాడు.—

ట్రిపోలిటానియాలో నుండి రామెలు సేనాని పూర్తిగా తన జర్మను సేనలను తొలగించి పారిపోవునని యీ పలాయనమును బట్టి తోచుచున్నది. అప్పుడు ట్రిపోలీ విమానాశ్రయం బ్రిటిషువారి వశము కాగలదు. అప్పుడు ట్యూనిస్ వద్దను బిజెర్టావద్దను ఉన్న జర్మను సేనపై బ్రిటిష్ విమానాలు నిరంతరవిమానదాడి సాగించగలవు. అందువల్ల ట్యూనీసియాలోని శత్రుసేనలకు కూడా అంత్యకాలం సమీపించినదని చెప్పవచ్చును. అయితే, తిరిగి మంచిరోజులు వచ్చిన పిమ్మట ఉత్తరాఫ్రికాను తిరిగి జయించవచ్చునని సంకల్పంతో మిత్రులు ప్రస్తుతం ఉత్తరాఫ్రికాలో యుద్ధం నిలిపివేయవచ్చును.

6 శత్రువిమానములు ముంచబడుట

ట్రిపోలీకి పోవుచున్న 4 శత్రువిమానములు ట్రిపోలిటానియా కోస్తావద్ద మిత్రమండలి జలాంతర్గాములచే ముంచబడెను. వాటిలో మందుసామగ్రి కలదు. ఇవికాక రెండు సరకుసప్లయినౌకలు కూడా అగట ముంచబడెను.

జర్మను ప్రకటన

బర్లిను, డిశంబరు 14:—

జర్మను ప్రభుత్వ మిట్లు ప్రకటించెను:— రామెలు సేనాని ఎల్ ఆగీలానుండి సమరంగా తన సేనలను వెనుకకు మరలించెను.

మెర్సాబ్రెగానుండి తరిమివేయబడెను

కైయిరో, డిసెంబరు 14:—

బ్రిటిషుసేనలు ఎల్ బ్రెగాలో ఆదివారం ప్రాతఃకాలం ప్రవేశించెను. ఎల్ ఆగేలావద్ద బ్రిటిషుసేన చాలా గొప్పవిజయమును సాధించెనని చెప్పకతప్పదు.

ఎల్ ఆగేలావద్ద గత సంవత్సరమునుండియు జర్మనులు దుర్గములను బందోబస్తుగా నిర్మించుకొని యుండిరి. ఇప్పుడు రామెలు సేనాని అటువంటి ఎల్ ఆగేలాను విడిచిపెట్టి మిసురాటాకు పశ్చిమంగా పారిపోయినాడు. ఇక మిసురాటావద్ద బందోబస్తుచేసికొని అక్కడ స్థిరపరచుకొనవచ్చును.

వబ్లికు సర్వీసు కమిషను

మదరాసు, డిసెంబరు 15:—

సర్ జానుహోలుగారు, టి. అనంతాచార్లు మదరాసు పబ్లికుసర్వీసు కమిషను సభ్యులుగ మరిరెండేండ్లవరకుండునట్లు ప్రభుత్వంవారు ఉత్తరువుచేసిరి.

ఆంధ్రవిజ్ఞానసమితి

పై సమితి యాజమాన్యమున, బుధవారం 16 వ తేదీ సాయంకాలం 6 గంటలకు సమితి భవనమైన 4/4, బెస్టుకాలోనీలో, రాయసీటలో, "ఆంధ్రులు-రణనీతి," గురించి శ్రీ ఖడ్గవీర బులుసు రామదాసుగారు ఉపన్యసించెదరు.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, డిసంబరు 15:— 12-30 గం.

పవరను 1-కి	(టోకుధర)	47-4-0
పవరను 1-కి	(చిల్లరధర)	47-6-0
పెట్లా బంగారు	(తులం)	64-12-0
గోల్డుమూసా తులము 1-కి		64-4-0
సీసువెండి తులము 100-కి	(రెడి)	105-12-0
బారు వెండి	,, (వాయి)	
వెండి తులం 1-కి		1-1-6

FREE
EARN Rs. 10/- PER DAY. You can easily earn Rs. ten per day without any investment in your spare time. No labour. No secrecy. Thousands have been benefitted. Ask for samples. Full particulars sent FREE.
LONDON E. COMPANY
P.B. No. 165 LAHORE

రు500 లు బహుమతి

సిద్ధశక్తికవచ

దీనిని వాడటంవల్ల మీరు ప్రేమించు భార్యగాని, భర్తగాని మీకు వశ్యులగుదురు. వర్తకం, సౌఖ్యం, పరీక్షలు, ఆరోగ్యం, అభివృద్ధి, మంచి ఉద్యోగం, ప్రేమ వ్యవహారాల్లో జయం. రాజస్థానమున సుఖ్యాద, పేరు ప్రతిష్ఠలు; అనుకున్నట్లు వివాహం అయి భవిష్యత్తుకు ఒక అండగా వుండును. పిల్లలు కావాలనుకొనువారు రెండు కవచాలు ధరించాలి. ఒకటి పురుషుడు రెండవది స్త్రీ. పెల. రాగికేసు రూ 1-15-0. వెండికేసు రూ 2-12-0.

అసత్యమని ఋజువు చేయుచో రూ. 500/- లు బహుమతి. అది నిరుపయోగమగుచో పెల వాపసు చేయబడును. 11 (2-124)

SHRI ANAND SWAMI,
Post Box 61 (A. P. M.) LAHORE.

నేటినుండి స్టార్‌లో
బాంబేటాకీసువారి
పునర్మిలాన్
స్నేహప్రభ, కిశోర సామ్రాట్
నటించిన ఫిలిము

ఎవర్ లైఫ్ మాత్రలు

మంచి టానిక్కు పోయినబలము శక్తిని పునర్పునను 48 మాత్రలు రు 5/- లు పోస్టేజి వేరు.

ఎరెక్టాయిల్
(పైపూతకు)

మొదటిరోజునే మంచి గుణమిచ్చును. దేనివల్ల కలిగిన లోపము నైనను పోగొట్టును నరములకు బలమొసంగును. బుడ్డి రు 1-8-0 లు పోస్టేజి వేరు.

నోటు:-మాత్రలకు నూనెకు డబ్బు ముందుగా పంపితే, అవి పోస్టేజి లేకుండ పంపబడును. 1 (2-126)

Dr. H. Singh, Giani. M. D. (H), B.A. (Orient), L C C (London), A. C. I (Birm:)
(Gold Medalist)
SEXUAL SCIENCE EXPERT,
17 Railway Road, Lahore.

మలేరియా జ్వరపీడితులకు

ఉపశమనము
జ్వరాంతర కష్టము అపబడినది

మనదేశములో ప్రతిఇంటిలో నొకరు మలేరియాజ్వరముచే మృతినొందుచున్నారు. దీనిని నిలుపుటకు డాక్టర్లు ఎక్కువ శ్రమ వహించుచున్నారు.

జ్వరముచే క్షీణించిన దేహమునకు తిరిగి శక్తిని చేకూర్చవలెనని వారికి తెలుసును. అయితే జ్వరము జీర్ణశక్తిని తగ్గించుటచే ఏ ఘన ఆహారము గ్రహించదు.

తేలికయైనది, త్వరలో జీర్ణమగునదియైన యొక ఆహారమును డాక్టర్లు కనిపెట్టి ఎందరో రోగులకిచ్చి పరీక్షించిరి. మంచి ఫలము నొసగినది. ఇదియే హార్లిక్స్. దీని సేవనచే నరస్నాయు రక్తములకు ఎక్కువ పుష్టిని భించును. సర్వాంగములకు ఎక్కువ చైతన్యము చేకూరును. త్వరలో రోగ నివారణమగును.

హార్లిక్స్
కోల్పోయిన శక్తి చైతన్యములను చేకూర్చు

నెరసిన వెండ్రుకలు

పోగొట్టుడు.

వెండ్రుకల రంగులో కాదు. మా ఆయుర్వేదిక్ "శిశిరమంజరి" (సెంటెడ్) మూసి తెల్లవెండ్రుకలను గాఢవర్ణము నలుపుగా మార్చును. నష్టపోయినవో కొండెంతలు ఖరీదు పాడునకు గ్యారంటీ. కొద్దిగా నెరసిన పెలరు 2/- పెచ్చుగా నెరసిన రు 3/-లు. తలంతా నెరసిన రు 4/-.

గ్రామకళ:—సాయంత్రము ఒక మాత్ర పుచ్చుకొనిన, మంచి స్థంభనశక్తి నొసంగును. పురుషత్వ హీనత, స్వప్నస్థలనములను పోగొట్టును.

16 మాత్రల ఖరీదు రు. 1/-

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

SANJIWANI AUSHDHALAYA,
No. 44 P. O. Warisaliganj (GAYA).

బహిష్టు, గర్భము పిల్లలకు 4, 5, నూనెలుగా [illegible] "రుతు ప్రవర్తిని", నవర్ణ పెంటు [illegible] విధారించును. పెలరు. 2/- పోస్టేజి 0-8-0

సంతాన నిరోధము "సర్వతి" నవర్ణ పెంటు [illegible] రు. 2/- పోస్టేజి 0-8-0 [illegible] రు. 1-8-0. పోస్టేజి రేటు. ఇంగ్లీషులో వ్రాయుడు [illegible] "అస్టల్" వ్యాధికి ప్రత్యేకమైనది. ఖరీదు రు 2-8-0 వి. పి. ఛార్జి 8 అ.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A,P,M.)Calcutta.
Phone South 309.



సంగతి రెండు లభ్యము సీసాలలోను 4 కొన్నులు మరియు 10 కొన్నుల డిపాలలో దొరుకును.

ఈస్ట్-వెట్

అతి స్వల్పకాలములో
గుణము నొసగు

గొప్ప టానిక్

ఈక్రింద కనపరచిన రోగములను అతి త్వరలో నిర్మూలించును.

తీ నొప్పి	నిద్రహీనత
వెడీనొప్పి	మనోవ్యాధి
నరముల నొప్పులు	అజీర్తి
మలబద్ధత	వాతరోగము

ఈస్ట్-వైట్ రోగాలను క్షణకాలములో మాయమగును. దీని ఫలితము నవశ్యమై గుటలకొలది వాడుట అవసరము. కొన్ని నిమిషములలో మార్పు పొందగలరు. కొట్టి "స్టగ్! మనోహీనత పోయి బలిష్ఠులగుదురు! మనోవ్యాధి మాయమగును. అజీర్తి అంతరించును! జీవనము సౌఖ్యదాయకమగును. మరియు కిచ్చగించును. మీరే పరీక్షించి చూడుడు.

పత్రికా ఈస్ట్-వైట్‌ను ఇప్పుడు కొనియాడుచున్నది

నర్సులు ఈస్ట్-వైట్ విలువ పెరుగునదగును. వారు ఆసుపత్రులందు పనిచేయుచున్న నర్సు కృతజ్ఞతా పత్రము చదువుడు.

ఆయ్యబాబా, యుద్ధమునవలన అలసట పొందిన నరముల యథావిధి చేయుటయందు ఈస్ట్-వైట్ ప్రఖ్యాతి గాంచినది. నీ పెళ్లి స్వప్నము ఈస్ట్-వైట్ ఉపయోగించుట బోధించును, వీలవన నా స్వంత అనుభవము వలన ఈస్ట్-వైట్ విలువదైనదని తెలిసినది.

ఇట్లు,
(Sd) నర్సు. ఇ. హెచ్. (ఎస్.ఆర్.ఎన్.,
అన్ని బజారులందును, అంగళ్ళయందును ఫ్యాకెట్సు ఈస్ట్-వైట్ దొరకును.

అర్థించు
ఈస్ట్ వైట్

పతిగ్రామానికి ఒకగ్రంథాలయముండవలెను

శ్రీ జయపురం మహారాజుగారి ఉద్బోధము

నాల్గవ ఆంధ్రదేశ గ్రంథాలయ సేవకుల సభ

శ్రీ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షోపన్యాసం

(మా ప్రత్యేక విలేఖరి)

గుంటూరు, డిసెంబరు 13:—

నాల్గవ ఆంధ్రదేశ గ్రంథాలయ సేవకుల సభ శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతక్రింద గుంటూరు పురపాలక సంఘ గ్రంథాలయ భవనమునందు జరిగెను. గ్రంథాలయ ఆవరణమంతయూ పందిళ్లువేసి చక్కగా నలంకరించిరి. ఆంధ్రదేశము నాలుగు మూలలనుండి చాలమంది గ్రంథాలయోద్యమ సేవకులు చాలమంది ప్రతినిధులుగా వచ్చిరి. జయపురంమహారాజావారు శ్రీ విక్రమదేవ వర్మగారు ప్రారంభోపన్యాసము నిచ్చిరి. ఆహ్వాన సంఘాధ్యక్షుడు రావు బహదూరు తెల్లాకుల జాలయ్యగారు ప్రతినిధులను ఆహ్వానించుచు ఆంధ్రదేశ గ్రంథాలయములనుగూర్చి గ్రంథాలయోద్యమములయొక్క అవసరములను గూర్చి ఉపన్యసించిరి.

ఉయ్యూరు కుమారరాజాగారు గ్రంథాలయ పతాకోత్సవమును జరిపిరి.

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘాధ్యక్షులైన గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారు మామిడిపూడి వెంకటరంగయ్యగారు వచ్చినవారిలో ముఖ్యులు.

రేగింపు

గ్రంథాలయోద్యమ ప్రముఖులను అగ్రభాగాన ఊరేగింపుతో గుంటూరు పుర ముఖ్యవీధులనుండా సభావేదికకు తీసికొనిపోబడిరి.

సందేశాలు

సభలను జయప్రదముగా జరుగవలసినదిగా ఆశీర్వదించుచు తాము రాజాలనందుకు చింతపడుచును సెలవిచ్చుచూ సందేశములు పంపినవారు పంపినవి ఆహ్వానసంఘకార్యదర్శి కొండా వెంకట్రప్పగారు చదివిరి. సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారు, శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు, వి. టి. కృష్ణమాచారిగారు (బరోడా సంస్థానపు దివానుగారు) సర్ సి. వి. రామనుగారు, వంగల శివరాముగారు, హిందూదేశమందు గల వివిధగ్రంథాలయప్రముఖులు, గ్రంథాలయములు పంపిన సందేశములను చదివిరి.

జయపురం మహారాజావారి ప్రారంభోపన్యాసము

శ్రీ జయపురం మహారాజావారు సభను ప్రారంభించుచూ ఆహ్వానసంఘము వారికి తమ కృతజ్ఞతలు సెలవిచ్చిరి.

ఆంధ్రదేశమందు గ్రంథాలయములు ఇంత ఆదర్శవంతముగ పనిచేయుటకు కారకులైన సలుపుగు గ్రంథాలయ సేవకులను, అందు ముఖ్యముగా శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారి సేవను మహారాజావారు గ్రహించిరి.

గ్రామాని కొకగ్రంథాలయము

శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు గ్రంథాలయోద్యమమందు పేరెన్నికగన్నవారు. వీరందరూ చేయవలసిన పని చాల వున్నదనియూ, ప్రతిగ్రామమునందును గ్రంథాలయ ముండవలెననియూ వీటికన్నిటికి జిల్లా కాకకేంద్రగ్రంథాలయ ముండవలెననియు చెప్పిరి. ఈ సందర్భమున ఆంధ్రులందరూ తమతమ గ్రామములందు గ్రంథాలయములు స్థాపించుటకు పురాణములను పురాతన పుస్తకములను సేకరించి జాగ్రత్త చేయవలెనని మనవి చేసిరి. హిందూదేశములో అనాదినుండి పని చేయుచున్న గ్రంథాలయముల సేవను ప్రశంసించుచు అందు ముఖ్యమైనవి నూడే పని చెప్పిరి. ఆయూరు, కాశ్మీరము, పంజాబు, మద్రాసునందున్న అడయార్ థియొసాఫికల సంఘమువారి గ్రంథాలయములు. ఉపన్యాసమును ముగించుచూ మహారాజావారు సభాధ్యక్షులైన శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి సేవను శ్లాఘించిరి.

అధ్యక్షుని ఎన్నిక

హరిసర్వోత్తమరావుగారు బెజవాడ రామచంద్రారెడ్డిగారిని అధ్యక్షతన వహింపవలెనని కోరుచు వారియొక్క పారస్వతాభినివేశమును, వారిపాండిత్యమును ప్రశంసార్థములని చెప్పిరి.

అధ్యక్షోపన్యాసం

పిమ్మట బెజవాడ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షోపన్యాస మొసగిరి. వారి ఉపన్యాసంలో ముఖ్యభాగము ఈదిగువ ప్రకటింపబడినది:—

పాఠకుల మనస్తత్వము

విరివిగా చదువవలయునని ఆంధ్రదేశములో సామాన్యజనమునకు ఉత్సాహమున్నట్లగపడదు. ఉండినచో ఆంధ్రదినపత్రికలు, వారపత్రికలు, గ్రంథములు, సంఖ్యయందును బలమునందును వృద్ధిగాంచలేకపోవుటకు కారణ మేమి? క్షీణించిపోవుటకు అవసర మెట్లేర్పడెను? చదువ నుత్సాహమున్నను, కొనుటకు శక్తియున్నను, అనేకులు పత్రికలను పుస్తకములను అప్పుడప్పుడీసికొని చదువుట వాడుకలోనున్నది. ఇట్టి మన స్తత్వము ప్రచురణాధికారులకు ఉత్సాహజనకము గాదు. గ్రంథకర్తలకు ప్రచురణాలయములకు అట్టిక్షణమే తటస్థించుట చూచుచున్నాము. చదువుకొన నపేక్షగలవారి సంఖ్య యెక్కువయను కొలది చదువదగిన పుస్తకముల సంఖ్యయు పెరుగుచుండవలయును. పుస్తకములసంఖ్య హెచ్చుకొలది, చదువుకొనువారి యపేక్షను తృప్తిపరచగల వసతులు దానై యుండవలయును. అట్టి వసతులను ఏర్పరచగలవి గ్రంథాలయములు, గ్రంథాలయముల సంఖ్యయు, గ్రంథముల సంఖ్యయు చదువుకొనగలిగిన వారి యపేక్షను సరించి హెచ్చుచు తగ్గుచున్నపుడు, విజ్ఞానతేజస్సు నందలి మార్పులు మనకు గ్రాహ్యములగుచుండును. ఆంధ్రదేశమున గ్రంథాలయములసంఖ్య పెరుగవలసినంత పెరుగక విరుగుచున్న దేమోయని యూహింపదగియున్నది.

ఆంధ్రోద్యమమునకు అవాంతరము

ఇక్కట్లు ఒక్కట్లుగా రావన్నట్లు ఆంధ్రోద్యమమునకు రాజకీయముగ దెబ్బతగులుచున్న పుడెల్లను తదుద్యమశాఖలకన్నిటికిని కొంచెముగనో గొప్పగనో దెబ్బతగులుచునే వచ్చెను. భారతీయసమస్యలు పెల్లుబ్బగ, ఆంధ్రరాష్ట్రీయ సమస్యనుగురించి మరపు దృష్టిగమున మార్పుజనించెను. అధికారమునకు పూర్వ మాంధ్రరాష్ట్రమును వాదించిన ప్రముఖులు అధికారము నాంధ్రమించగనే దాని కెదురు వాదించిరి.

1935 సం॥రపు ఇండియా శాసనము అమలునకు రాగానే ఒరిస్సారాష్ట్రమునకు తక్కువ పడినందున ఆంధ్రదేశము నుండి కొంత విస్తీర్ణము, కొన్ని లక్షల ప్రజలు భాగింపబడి ఒరిస్సాకు జేర్పబడెను. విశాలమైన భారతీయపక్షమనుకొనబడుచుండిన కాంగ్రెసులోని పావలాసభ్యుడు ఆంధ్రరాష్ట్రనిర్మాణ ఆవశ్యకతను నిషేధించబడెను. ఇట్లనేకవిధముల ఆంధ్రరాష్ట్రప్రబిమలవాతావరణము కలచివేయబడెను. ఇట్లు గ్రంథాలయోద్యమ మనకు తొలగునాటనందు ఆదరము హెచ్చుకుండుటకు కొంత కారణము.

గ్రంథాలయ శాసనము

ప్రభుత్వమునకు ఈ యుద్యమమున నిజమైన యభిమానముండినచో ఇదివర కెప్పుడో గ్రంథాలయ శాసన మేర్పడియుండవలయును. అట్టివి వారిచే తలపెట్టబడియుండలేదు. 1933 సంవత్సరమున మద్రాసు లైబ్రరీ అసోసియేషనువారు ఒక పబ్లిక్ లైబ్రరీ బిల్లును తయారుచేయించిరి. వారు చేయించిన మద్రాసు పబ్లిక్ లైబ్రరీస్ బిల్లు శాసనసభ్యుడుగా నుండిన బషీర్ అహమ్మద్ సయ్యద్ గారిద్వారా మద్రాసు శాసనసభలో నుపపాదింపబడెను. ప్రభుత్వము ఆ బిల్లులోని ఆశయముల నాదరించియుండినచో అయ్యది యేదో యొకరూపమును పొందియుండును. కాని, యేకారణముచేత నైనసేమి ఆ బిల్లు చర్చింపబడకనే అంతర్ధానమైపోయెను. ఉద్దేశింపబడిన ఆ శాసనములోని ముఖ్యాభిప్రాయములు గమనార్హములు. మద్రాసుకార్పొరేషను, మునిసిపాలిటీలు, తాలూకాబోర్డులు గ్రామపంచాయతీలు ఆయాశాసనముల ననుసరించి గ్రంథాలయముల నిర్వహించుట కధికారమును గలిగియున్నవి. కాని, వాని అధికారమును మేళవించి, గ్రంథాలయములను వాని యొక్క యుపయోగములను పెంపుచేయుట ప్రణాళికయు పద్ధతియు ఏర్పడియుండలేదు. అట్టి ప్రణాళికను సమకూర్చుటకొరకే ఆ బిల్లు ఉద్దేశింపబడెను. పట్టణములకును, పల్లెటూళ్లకును వేరువేరు గ్రంథాలయములను నిర్మాణము గావించవలయునని యును, అట్టి నిర్మాణమునకు పురపాలక సంఘములు పురములకు జిల్లాబోర్డులు పల్లెటూళ్లకు, స్థానిక గ్రంథాలయ అధికారవర్గముగ నేర్పడవలెననియు, ఆయాస్థానిక అధికారవర్గమునకు ప్రత్యేక సలహాసంఘము లుండవలెననియు రాష్ట్రీయ కేంద్ర సంస్థలో ఎక్కువ సలుకుబడి ప్రభుత్వమున కుండి ఒక ప్రత్యేకమైన అధికారి (Director of Libraries) పరిపాలనమునకు లోబడియుండవలయు నని యును మొదలుగా గల ముఖ్యోద్దేశములు ఆ బిల్లునందు పొందుపరచబడియున్నవి.

మనరాష్ట్రమునందు దాదాపు 6500 పంచాయతీలును 550 కెరంటీ స్కూళ్లను, 82 పురపాలక సంఘములును, 24 జిల్లాబోర్డులును, 13750 కో-ఆపరేటివ్ సొసైటీలును కలవు. ఇవిగాక సాయంత్రపు ఎలిమెంటరీ పాఠశాలలు చాల గలవు. ఈసంస్థలన్నియు సహకార

ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశం

రాజమండ్రి, డిసెంబరు 14:—

17 వ తేదీ రాజమండ్రిలో జరుగనున్న ఆంధ్రమహాసభా స్థాయిసంఘ సమావేశమునకు సభ్యులందరును ఒకరోజు ముందుగా అంటే 16 వ తేదీనాటికే రావలెనిన్ని గోదావరిస్టేషనులో దిగినయెడల సభ్యులను గలుసుకొని బసలకు దీసుకొని వెళ్లవారు శ్రద్ధచెందరనియు సర్ విజయరాగారు ప్రకటించుచున్నారు.

గుంటూరులో గవర్నరుగారు

గుంటూరు, డిసెంబరు 13:—

పురపాలక సంఘమువారు సమర్పించిన సన్మానపత్రస్వీకరణ మైన తరువాత గుంటూరు వర్తక సంఘంవారు వినతిపత్రం సమర్పించిరి. డాక్టరు పి. వీరయ్య చౌదరిగారు వారి చికిత్సాలయమున కెదురుగా వేసిన పందిరియందు గవర్నరుగారి నాపి వారిని పుష్పమాలాలంకృతులను చేసిరి.

గవర్నరుగారు వీరయ్య చౌదరిగారి యొక్క సేవను ప్రశంసించిరి.

పానుములపాటి కృష్ణయ్య చౌదరిగారిచే నడుపబడుచున్న యుద్ధకర్మాగార విద్యార్థి కేంద్రమునకు గవర్నరుగారు పోయిచూచిరి.

(స్వ. వి)

రూ. 50,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.



ప్రపంచములో 8 వ చిత్రమును అద్భుత పరిశోధనయనగ మా "లండన్ న్యూగోల్డు" వ కెట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను పేర్వడసినది. ఎన్నటికి మాయమయుండుటకు కెమికల్ బంగారము యిదొక్కటే. దానినుండి నాణ్యతకైన ఆభరణములు చేయవీలగును అని ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్తల బడసినది.

మా ఎలా "లండన్ న్యూగోల్డు"ను ఇంకా మరా వ్యాపింపజేయుటకు 6 కులముల లండన్ న్యూగోల్డు, 2 జతల ఫాన్సీ నాణాలు, 2 జతల కెవిపోసులు, 2 జేతి ఉంగరములు కల ఒక కాంబినేషన్ పెట్టెను యిచ్చివేయుచుంటిమి. ఇంకా తగ్గింపు తీసికొనుటకు ఆలోచించి వ్రాయుడు. పొస్టుల క్యాటలాగు ఉచితముగా పంపబడును. 2 (2-124)

LONDON COMMERCIAL CO.,
Post Box 165, (A. P. M.) LAHORE (India).

బహిష్టు— వీరణంబ్బనైనా, నెలలతరబడి నిలిచిపోయినచో "సుమారి" (రిజిస్టర్డు) స్వారంటీగా వాపిలేకుండా యథావిధిగా ఋతుప్రావమును చేకార్చును. నంబరవిధోధానికిగూడా పనికల్గుంది. రూ. 3/- (పోస్టేజితో కలిసి).

Mrs. P. DEVEE, F. D. S., (M.A.)
Chenditolla (Russa), Tollygunge
CALCUTTA.



భవిష్యదాసియా ఖండము

అమెరికా ఫిలిప్పైన్ దీవుల నాక్రమించిన స్వల్పకాలమగు 35 సంవత్సరములు పూర్తిగాగనే సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువా రాదీవులలో స్వతంత్ర ప్రజాస్వామ్య ప్రభుత్వము నేర్పరచినారు. 1941 సం॥ డిశంబరు నెలలో అమెరికనులు, ఫిలిప్పినోలు కలసి మెలసి రణము సలుపుచున్నప్పుడు, ప్రెసిడెంటు రూజవెల్టు ఇట్లని రూఢిగా వక్కాణించియున్నాడు:—"ఫిలిప్పైనుల స్వేచ్ఛానిమోదనము కాగలదు. వారి స్వాతంత్ర్యము స్థాపింపబడి రక్షింపబడగలదు."

మరియు, చైనా జాతీయసంస్థయొక్క రాజకీయ స్వాతంత్ర్యమును, రాష్ట్రీయ కలయికను, ఆమోదించి, పూర్తిగ సహకారము చూపుటకుకూడ అమెరికా ప్రతిజ్ఞ చేసియున్నది.

ఆసియా ఖండవాసు లందరితోడను ఆటంక రహితమైన రాజకీయ వాణిజ్య సంబంధము లేర్పరచుకొన గలందులకు తగిన విధానమును సంయుక్తరాష్ట్రములవారు నేడు సృష్టించియున్నారు.



భవిష్యదాసియాఖండ రక్షణమును, "ఆసియా జపానీయులకు" అను శత్రువుల దంభము నణచుటకును, అమెరికా సంయుక్తరాష్ట్ర సర్వటనా సైనికులు నేడు హిందూదేశమున నున్నారు.

అమెరికా మానవ స్వేచ్ఛకై పోరాడుచున్నది

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికావారి ప్రకటన.

ఉచితము

నెలకు రు 775 లు సంపాదించుకోండి

నెలకు మీరు రు 775/-లు సంపాదించుకోవాలని వుంటే మా ఫ్రెంచి గోల్డు రిస్టు వాచీ తీసుకోండి. 6 డజనులు ఫ్రెంచి గోల్డు, ఒక జత ఫ్యాన్సీ బంగారు, ఒక జత చెవిపోగు, రెండు వుంగరాలు కాంబినేషనుగా పంపుతాము. ఆభరణాల ప్రాతిస్వాట్లాను, యేజన్సీ వివరములు ఉచితము. వేడి వ్రాయండి. 1(2-118

THE ALLIED TRADERS
(A. Pt.) P. B. 261, LAHORE.

అసమానమైన

రేడియం ఎమరీ తగిన గ్రేడెడ్

గ్రెయిన్సలో 10, 12, 14, 16, 18, 20, 30, 00, 50, 60, 70, 80, 90, 120, 150 & 204 మేమ్ సప్లయి చేయబడును. ఇది రైసుమిల్లులు, పిండిమరలు, ఎమరీ పేపరు, ఎమరీక్లాత్ తయారు చేయుటకు, స్క్రైంపింగ్ పీల్సు, మెటల్ యిండస్ట్రీ, ఆర్టికల్ యిండస్ట్రీ, యెలెక్ట్రో ప్లేటింగ్, జాయ్యలైండింగు మొదలైనవాటికి నుపయోగించును. పోల్ ఏజంట్లు:—

ఆనంద బ్రదర్సు,
గోరి బిద్‌నూర్ (మైసూరు సంస్థానం)

బెడవపోట గూడ కొరకును.

సౌత్ ఇండియా కార్పొరేషను (మద్రాస్) లిమిటెడ్,
ఎండూరి వీరయ్యవీధి, బెజవాడ.

మదనకామేశ్వరలేహ్యం

మేహము, రిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రమును వారించి మిక్కిలి శీఘ్రవృద్ధిని బలమును ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 రుచులుగల డబ్బి రు. 1/8 వి. పి. రు 0-7-0 క్యాట్లాగు యుచితము.

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేవి (గోల్గొండజిల్లా)

నూతనపరిశోధనల ఫలితము



మూత్రజాళమందలి మంట, చురుకు, పోటు, స్రావము, వాపు, మేహవ్యాధి, అన్ని మూత్ర వ్యాధులు, నూతనమైనవి, ప్రాతవి, అన్నిటిని ఇతర మామూలు మందులకంటె బాగుగ కుదుర్చును.

ఈశ్వర్సు
ఈశ్వర్ ఫార్మసీ

గొప్ప మందుల షాపులలో దొరకును.

ఈశ్వర ఫార్మసీ, పో. బా. 127, మద్రాసు

రష్యనులు కాటల్నికోవోను సమీపించిరి

డాన్-వాల్గా బంధమునుండి జర్మనులు తప్పించుకొనజాలరు

రష్యనులు అలసియున్నారు-సన్నాహములకు వ్యవధి అవసరం

మాస్కో, డిశంబరు 14:—

స్టాలిన్‌గ్రాడు రంగంలో రష్యనులు ఇంచుమించు కాటల్నికోవో వరకు వచ్చిరి.

స్టాలిన్గ్రాడురంగం

కాటల్నికోవో, డాన్‌వంపు యొక్క దక్షిణపుకొనవద్ద నున్నది. డాన్‌వంపునకు వాల్గాకునుమధ్య, రష్యను సైనికవలయములో బంధింపబడిన జర్మను సేనలు కాటల్నికోవోవద్ద ఆ సైనికవలయమును భేదించుటకు విశ్వప్రయత్నము చేయుచున్నవి. ఒకచోట జర్మనులు విశేషనష్టమున కోర్చి రష్యనులను వెనుకకు నెట్టిరి. కుమాతు వెయ్యిమంది జర్మనుసైనికు లిచ్చట మరణించియుందురు. ఇచ్చట ఒక్కొక్కచోట తాత్కాలికముగా జర్మను లీరీతిగా టాంకుసహాయముతో విజృంభించుచున్నప్పటికిని, రష్యనులు పట్టుదలతో పురోగమనము సాగించి, కాటల్నికోవో వరకు రాగలిగిరి. కాటల్నికోవోవరకు ఆక్రమించి అడ్డుగోడ కట్టుటవలన ఇక జర్మను లిచ్చట రష్యను బంధమును చీల్చుకొని బయటపడుట కష్టము.

డాన్‌వంపు ఉత్తరభాగం

డాన్ వంపుయొక్క దక్షిణపు కొనవద్ద ఇట్లుండగా, డాన్‌వంపు ఉత్తరభాగమున రష్యనులు మరికొన్ని ముఖ్యస్థలములు పట్టుకొని పదిలము గావించుకొనిరి.

జర్మనుల బలహీనత

డాన్‌వంపుకును వాల్గాకును మధ్య చిక్కుపడిన జర్మనుసేనలు 22 డివిజనులు. ఆ సేనలు క్రమముగా రష్యను దాడులవల్ల తరిగిపోవుచున్నవి. విమానములమీద వాటికి ఆహారపదార్థములు ఆయుధములు కొనివచ్చు శత్రుప్రయత్నములకూడా ఇప్పుడంతగా లేదు. అట్టి విమానములనేకము కూల్చబడుటే ఇందుకు కారణమైయుండును.

నగరములో

స్టాలిన్‌గ్రాడు నగరములో ఉత్తరభాగమున ఫ్యాక్టరీల ప్రదేశమున, కొన్ని శత్రుస్థావరములు నాశనమైనవి. 150 మంది శత్రుసైనికులు మృతిపొందిరి. వారి ఫిరంగులు కడుపులు స్వాధీనమయ్యెను.

రష్యను ప్రకటనలో ఇంకను ఇటులు గలదు:—

"డాన్ వంపు ఉత్తరభాగమున ఉభయపక్షములకును ఫిరంగుల యుద్ధములు కొనసాగెను. 40 శత్రుస్థానములు ఒక శత్రుపటాలము నామరూపములు లేకుండ పోయినవి. శత్రువు సలిపిన తిరుగుదాడి రష్యనులను కొంచెమైనను చలింపజేయలేదు".

బయటనుండి రష్యను వలయమును భేదించుయత్నము

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

"స్టాలిన్‌గ్రాడు రంగములో కెల్ల కాటల్నికోవోవద్ద జరుగుచున్నయుద్ధమే చప్పదనిపించి. జర్మను లిచ్చట చాలకాలబలమును టాంకుబలమును కేంద్రీకరించి ఎడతెరిపి లేకుండ పోరాటము సాగించుచున్నారు. ఇచ్చటికి సేనలను త్వరగా కొనివచ్చిచేర్చుటకు మంచి రైలు మార్గములు జర్మనులచేతిలో కలవు. డాన్‌వంపుకు వాల్గాకుమధ్య చిక్కిన జర్మను సేనల చుట్టుగల రష్యను సేనలను ఇచ్చట బయటనుండి భేదించుటకు ప్రయత్నము జరుగుచున్నది. ఇచ్చటికిచ్చు రైలుమార్గములు జర్మనులచేతిలో నుండుట వారికి చాలా అనుకూలము. డాన్‌వంపుకును వాల్గాకును మధ్య ఏర్పడిన బంధములో పలనున్న జర్మనులు బయటపడుటకు పాటుపడుచుండగా బయటినుండి జర్మను సేన ఈ వలయమును భేదించి డాన్‌వంపుకువాల్గాకుమధ్యగల ప్రదేశములో కాలుపెట్టుటకు జూచుచున్నది కాని, కాటల్నికోవోవరకుగల ప్రదేశమును రష్యనులాక్రమించుటవల్ల బహుశః జర్మనుల ఈ రెండు ప్రయత్నములునువిఫలముకావచ్చును.

స్టాలిన్‌గ్రాడు నగరములో మాత్రము శత్రువు రష్యనుల సమ్మెటపోట్లవల్ల అలసి ప్రాణావశిష్టుడై యున్నాడు.

స్మాలెన్స్కు రంగం

స్మాలెన్స్కు రంగంలో రెజెవుకు పడమర ఒక రష్యను సేన నాలుగురోజులు జరిగిన పోరాటములో చాలా స్థలములను పట్టుకొనగలిగెను. శత్రుదాడులకు బదులు చెప్పుచు రష్యనులు ముందుకుసాగుచున్నారు. ఒకచోట రష్యను సేనయొక్క కార్మిక భాగమును భేదింపజూచిన జర్మనులకు మంచి పరాభవము జరిగినది. శత్రువు ఇచ్చటికి తెప్పించిన క్రొత్తసేనలు యుద్ధములో పాల్గొనుచున్నవి.

వెలికీల్యూకీ చుట్టుప్రక్కల శత్రుటాంకు శకటములు రష్యను సేనతో మోదుకొని నాశనమయ్యెను.

లెనినుగ్రాడురంగం

లెనినుగ్రాడురంగంలో ఇల్మెక్ సరస్సువద్ద ఒకకొండను రష్యనులు పట్టుకొనిరి.

ఖాకసస్ రంగం

కాకసస్ పడమటి భాగమున ఉయ్యేకి ఈశాన్యమున కొంత ప్రదేశము రష్యనుల చేతిక్రిందకు వచ్చినది.

రష్యనుగెరిల్లాల ఆశ్చర్యకార్యములు

లొంగ్‌వేటుగా పోరు రష్యను సైనికదళములు, జర్మను ఆక్రమణములో నున్న యూక్రేనులో విస్తారమగు ప్రదేశమున రైలు మార్గములను ధ్వంసము చేసిరి.

రష్యనుల అలసట

స్మాలెన్స్కు పాలినుగ్రాడురంగములలో జరిపిన బ్రహ్మాండమగు యుద్ధములతో రష్యను అలసిపోయియున్నారు. మరల విజృంభించుటకు కొంతకాలము పట్టును. ఆలోపుగా గొప్పసన్నాహములు గావించుకొనెదరు.

ఎలమంచిలిలో శిక్షలు

బెయిలువై శ్రీ డి. వి. సుబ్రహ్మణ్యం విడుదల

(మా విలేఖరులవద్దనుండి)

ఎలమంచిలి, డిసెంబరు:-12 నవంబరు 30 తేదీని మేజస్ట్రేటు కోర్టులో నిషేధ కరపత్రములు పంచిపెట్టిరనే నేరముక్రింద ఎరెస్టు గావింపబడి, రిమాండునందుంచబడిన శ్రీమతి శిష్టా శ్యామసుందరమ్మ, మిస్సుల నారాయణ మోహనదాస్ అను యిరువురును నిన్నటి దినము నర్సీపట్నం సబ్ కలెక్టరువారిచే విచారణ గావింపబడి, శ్యామసుందరమ్మకు రెండు నేరములక్రింద 7 నెలలు కఠిన శిక్ష 'సి' క్లాసును, మోహనదాసుకు 9 నెలలు కఠినశిక్ష 'సి' క్లాసు, 100 లు జరిమానా చెల్లింపనిచో మరి 4 నెలలు ఖైదు విధింపబడి, శ్యామసుందరమ్మను రాయవెల్లూరుకును, మోహనదాసును బళ్లారి అల్లిపూర్ జైలునకు తీసికొని వెడలిరి.

బెయిలువై విడుదల

కాకినాడ, డిసెంబరు 13:—

శ్రీ డి. వి. సుబ్రహ్మణ్యంగారిని బెయిలుమీద విడిచిపెట్టుటకు జిల్లా జడ్జీ అంగీకరించినమీదట శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక సబు-జైలునుంచి విడుదల కాబడెను.

కొల్హాపూరులో పోలీసు కాల్పులు

బాంబాయిలో బాంబు పేలుడులు

కలకత్తాలో పోస్టాఫీసుపై దాడి

(అసోసియేటెడ్ ప్రెస్)

కొల్హాపూరు, డిసెంబరు 14:—

నిన్నరాత్రి జనసమూహము చౌదర్గాడ్ తాలూకా ప్రేమఠీపై దాడిచేయగా పోలీసులు జనసమూహమీద తుపాకులు ప్రేల్చినట్లును కాల్పులవల్ల 6 గురు చనిపోయిరనియు పలువురికి గాయాలు కలిగెననియు చౌదర్గాడ్ నుండి వార్త తెలిసెను.

రెండు రైల్వే స్టేషనులు తగులబెట్టిరి

సాయుధులైన జనులు ఒకే సమయమున నిన్న అర్ధరాత్రి తర్వాత ఎస్. ఎస్. ఎస్. రైల్వే కొల్హాపూరు మిరాజ్ శాఖలో రుకాడి, పుబ్బుకంగలె స్టేషనులపై దాడి చేసి వాటిభవనములను కాల్చివేసిరి. నగదు యితర విలువగల వస్తువులను లూటీచేసిరి. రైలుబండ్లు గూడు పోకలకు ఆటంకం కలుగలేదు.

కొల్హాపూరు కోటలో ఒకభవనం తగులబెట్టిరి

కొల్హాపూరు రాజావారి వేసవి కాల మకాముగు పన్హాలగడ్ అను ప్రత్యేకమైన కొండకోటలో ఒక భవనమును ఎవరో తగులబెట్టినట్లు సమాచారం వచ్చెను. అనేక వేల రూపాయలు నష్టమైనది.

బొంబాయి కాఫీహౌటల్లో బాంబు ప్రేలుడు

బొంబాయి, డిసెంబరు 14:—

చర్చిగేటు వీధిలో రాత్రి సుమారు 9 గంటలపుడు ఒక కాఫీహౌటలు నందు బాంబు ప్రేలుటవల్ల 8 మందికి గాయాలు కలిగెను. గాయపడినవారు ఆసుపత్రికి చేర్చబడిరి.

12 గురి అరెస్టు

నిన్న ఉదయం కాల్బాదేవిరోడులో ప్రేలుడు జరిగి ఒక పోలీసు బంట్రోతు చనిపోయిన సంభవముయొక్క పూర్తి వివరాలు యీవాళ ఎస్ప్లనేడు పోలీసుకోర్టులో విచారణమయమున తెలుపబడెను. ఈ సందర్భమున అరెస్టు అయిన 12 మందిని యీనెల 28 వ తేదీవరకు కోర్టువారు రిమాండులో నుంచిరి.

ఆదివారం ఉదయమున 19 మందిపోలీసు బంట్రోతులు ఒకజట్టుగా కాల్బాదేవిరోడులో నడుచుచుండిరి. వారు పాతపోస్టాఫీసు దగ్గు కలియుచోట వచ్చినపుడు వారిపై ఒక బాంబు విసరబడెను. ఆబాంబు పెద్ద ధ్వనితో ప్రేలి 11 పోలీసు బంట్రోతులకు ఒక బాటసారికి గాయాలు కలిగెను. గాయపడిన పోలీసులలో ఒకడు ఆసుపత్రికిపోయే మార్గములోనే చనిపోయెను. ఎక్కువ గాయాలు పొందిన ముగ్గురుపోలీసులు ఆబాటసారి ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నారు. అరెస్టు చేయబడిన 12 గురు బాంబుపడిన స్థలమునకు సమీపమునలోనున్న రెండు యిండ్లలో నివసించుచుండిరి.

కాల్బాదేవిరోడులో సంభవించిన బాంబు ప్రేలుడుకు సంబంధించినవారెవరో అపరాధులుగా నిర్ధారణచేయుటకు వీలయ్యే సమాచారము తెలిపేవారికి రూ. 5000 బహుమతి యిచ్చునట్లు పోలీసు కమిషనరు ప్రకటించియున్నాడు.

జిల్లాబోర్డు స్కూలుకు నిప్పు

అహమ్మదాబాదు, డిసెంబరు 14:—

బాన్లాలో జిల్లాబోర్డు స్కూలుకు నిప్పుపెట్టి 3. సుమారు రూ. 2300 నష్టమయ్యెను.

పోస్టాఫీసు రికార్డులు తగులబెట్టిరి

నాగర్గల్లిలో పోస్టాఫీసుకు నిప్పుపెట్టినందున రికార్డులు యితరపత్రాలు కాలిపోయిన వని జెల్లాంనుండి వార్తవచ్చెను.

బాంబు ప్రేలుడు

అహ్మదాబాదు, డిసెంబరు 14:—

ఈవాళ ఉదయం రాయపూరు పోలీసు చౌకీసమీపమున ఒకబాంబు ప్రేలెను. దానివల్ల నష్టమేమీ కలుగలేదు. అనేకమందిని పోలీసులు అరెస్టుచేసిరి.

ఒకకాలేజికి నిప్పువెట్టియత్నం

బరోడాలో వాణిజ్యకళాశాల భవనమునకు నిప్పుపెట్టబడెననియు కొన్నిబల్లలు కుర్చీలు కాలిపోయెననియు సమాచారం తెలిసెను.

శాంతానందస్వాములవారి అరెస్టు

చిత్తూరు, డిశంబరు 14:—

చిత్తూరుతాలూకా ఎస్టేపల్లిగ్రామమునందు ఆనందాశ్రమమనుపేరట నొక యాశ్రమమును స్థాపించిన శ్రీ శాంతానందస్వాముల వారిని నిన్నటిరాత్రి యాశ్రమమునందు చిత్తూరుపోలీసువారు దేశరక్షణచట్టపు నిబంధనల ననుసరించి అరెస్టుచేసి చిత్తూరుకు తీసికొనివచ్చిరి.

రాజగోపాలాచారి ప్రసంగం

(1-వ పేజి తరువాయి)

బురకాను ధరించుగాని తిరుగుచున్నవి. ఇది నిజమైన దేశభక్తి కాదు. ఇది పట్టి వైపల్యభావమే.

ముస్లింలీగితో రాజీ

ఇట్టి దృక్పథముతో మనము ముస్లిములీగువారి మతములనుగురించి ఆలోచించవలెను. పాకిస్తాను, స్వయంనిర్ణయము, దేశవిభజన్నము మొదలైన వాక్యములతో మనకు పనిలేదు. దీనివలన పంజాబురాష్ట్రమును వక దేశమువారికి మనము నశపరుచుచున్నామని మీరు భావించగూడదు. ఉచితజ్ఞతతో ఆలోచించవలెను. "ఒక ప్రాంతములో గాని కొన్నిప్రాంతములలో గాని ముస్లిముల జనసంఖ్య మిక్కిలి హెచ్చుగానున్నపుడు వెంటరులో అత్యధిక సంఖ్యాకపక్షమువారగు హిందువుల పరిపాలనకు యీ ప్రాంతములవారు లోబడి వుండవలెనన్న నిర్బంధ ముండగూడదు. ఆ ప్రాంతములకు స్వతంత్రాధికారము నియ్యవలెను." అని ముస్లిములీగువారు కోరుచున్నారు. ఇపుడున్న రాష్ట్రముల పరిహద్దులతో దీనికేమియును సంబంధము లేదు. పంజాబు బెంగాలురాష్ట్రములలో పూర్తిగా ముస్లిముల స్వతంత్రపరిపాలన మేర్పడవలెనని వారు కోరుటలేదు. వారికి స్వయంనిర్ణయాధికార ముండుటకు మన మంగీకరించినయెడల యుద్ధము ముగియువరకును మన రాజకీయ సమస్య పరిష్కారమగును. అటుపిమ్మటగూడ ముస్లిములలో అత్యధిక సంఖ్యాకులు పట్టుదలతో పాకిస్తానును కోరునెడల దాని నెవ్వరును నిరోధింపజాలరు. వారి కోరిక సరియైన దాకాదా అని మనమిప్పుడాలోచింపగూడదు. యుద్ధము ముగియువరకును దేశములో అన్నిపక్షముల వారును కలిసి పనిచేయగలిగి యుండవలెను. అటుపిమ్మట. యీ స్వయంనిర్ణయాధికారమును గురించి మన మాలోచించవచ్చును. తాము ప్రత్యేకముగా నుండుటకు అన్నిప్రాంతముల వారికిని సహజమైన హక్కుకలదు. ఇండియా కంతటికిని సంపూర్ణస్వాతంత్ర్యము కలిగినపనే గాని యీ విభజనసమస్య యేర్పడదు. అపుడే భారతదేశమునకు తగిన రాజ్యాంగ విధానము కూడ సిద్ధపరచబడును. ఆ విధానము ఒకటి చాలునా లేక రెండు విధానములుండవలెనా అను ప్రశ్నకూడ అపుడే కలుగును. అపుడు ప్రజలే దానిని నిర్ణయించెదరు. ప్రత్యేకముగా నుండగోరువారి కందరకు హక్కుకలదు. హక్కును యెవరును తొలగింపజాలరు.

నిష్పక్ష స్థాయిసంఘం

అలహాబాదు, డిశంబరు 14:—

సర్ తేజబహాదరు సప్రూ పార్టీవారి స్థాయిసంఘసభలు నేటితో నిక్కడ పూర్తి అయినవి. సప్రూగారు రేపు వక ప్రకటనను పత్రికలకు పంపుతారు. రాజా మహేశ్వర దయాలు సేటుగారు స్థాయిసంఘములో సభ్యుడుగా చేరిరి. కున్వారు సర్ జగదీశ ప్రసాదుగారును డాక్టరు జయకరుగారును నేడు అలహాబాదునుండి వెళ్లిపోయిరి. రాజగోపాలాచారిగారు నేడు సాయంకాలము పార్సెలు ఎక్స్‌ప్రెసులో ఢిల్లీ వెళతారు. అక్కడినుంచి మదరాసు వెళుతారు. ఈ సభలనుగురించి రాజగోపాలాచారిగారి రిటులు చెప్పిరి:—

"ఈ సభలవల్ల రెండునెలలలోగా కొంత మేలు కలుగగలదనియే నేను నమ్ముచున్నాను. దీనికి దీక్షయే కారణము. మేము కొంత పనిని చేయగలితిమి."

డోల్కాలో ఒక హైస్కూలుకుకూడా చిచ్చుపెట్టబడెను. కాని విశేషనష్టం కలుగలేదు.

సివిలుకోర్టు ఫారెస్టు ఆఫీసులకు చిచ్చు

పనోనావర్‌లో సివిలుకోర్టు ఫారెస్టు ఆఫీసులకు బుధవారం రాత్రి నిప్పుపెట్టిరి. కొద్ది నష్టం కలిగెను.

పోస్టాఫీసు లూటీ

కలకత్తా, డిసెంబరు 14:—

ఈవాళ మధ్యాహ్నం ఉత్తర కలకత్తాలో బీడన్ వీధి పోస్టాఫీసు కిటికీనుండి వెయ్యి రూపాయలను ఎవరో లూటీచేసిరి. మధ్యాహ్నం 2-30 గంటలకు కొందరు యువకులు తేపాలాఫీసులో ప్రవేశించి అల్లరిచేయ ప్రారంభించిరి. ఈ గలభాలో కొందరు లోపల ప్రవేశించి వెయ్యిరూపాయలను ఎత్తుకొనిపోయిరి. నలుగురు తపాలాఫీసు సిబ్బందికి కొద్దిగా గాయములుతగిలెను. కాని పోస్టాఫీసు ఆస్తికి నష్టమేమీ కలుగలేదు.

ఈ యువకులు 5 టపాకాయలను ప్రేల్చి గలభా ఒనర్చి ఆ సమయమున డబ్బు లూటీ చేశారని యిపుడు తెలిసెను. కాని యింతపరకు ఎవరినీ అరెస్టుచేయలేదు. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు. (అ. ప్రె.)

నోటీసు

ఇందుమూలమున తెలియజేయునదేమనగా, లోగడ కొంతకాలమునుండి మాప్రాపకర్తులకు బోల్ డిస్ట్రిబ్యూటర్లుగా నుండిన మెసర్సు అమర్‌చంద్ భోగాచంద్ వారు యికనుండి మా తరఫున ప్రాతినిధ్యము వహించి పనిచేయుట లేదు. కావున ప్రతివారితోను మేము సరాసరిలావాదేవీలు జరుపుచున్నాము. అందువల్ల బహుసంఖ్యాకులగు మా ఖాతాదారులు, అభిమానులు మాతోనే సరాసరి లావాదేవీలు జరుపగలందులకు కోరుచున్నాము.

79, గోపతి నారాయణస్వామిరోడ్
త్యాగరాయనగరము } ఆయుర్వేదాశ్రమము, మద్రాసు.

ఉచితసలహా:—

పండిత ఇ. ఎస్. గోవన్

నాడీపరీక్ష నిపుణులు

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్స చేయుదురు.

విశాఖపట్టణములో 2 రోజులు
డిశెంబరు 17, 18 తేదీలలో, టర్నర్స్‌పత్రములో
విజయనగరములో 2 రోజులు
డిశెంబరు 19, 20 తేదీలలో, మునిసిపల్ రాధాని బంగాళాయందు

గోవన్ కాయసిద్ధి మకరధ్వజము, బలము, ధాతుపుష్టి సజీవత్వమునకు వుపయోగించుడు.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ లిమిటెడ్,
ఎగ్మూరు, — మదరాసు.

ఇసుకబస్తాలు, ఇటుకగోడలు

మీ ప్రాణములను కాపాడవచ్చును

లేనిచో

మీరు మీవద్ద ఇన్సూరుచేసుకొనినయెడల మీ ఆశ్రితులను మేము కాపాడుదుము

ప్రస్తుతము హెచ్చు ప్రీమియం అక్కరలేకుండనే, సివిలియనుల జీవితములకు యుద్ధాపాయమునుండి రక్షణ కలుగును.

చెల్లించిన క్లెయిములు	రూ. 26,00,00,000 లు మించినవి
అమలులోనున్న పాలిసీలు	రూ. 85,50,00,000 లకు దాటినది
1941 సం॥ సంవత్సరాదాయము సుమారు	రూ. 5,00,00,000
నిధుల మొత్తము దాదాపు	రూ. 30,00,00,000

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కం॥ లిమిటెడ్.

స్థాపితము. 1874. హెడ్డాఫీసు : బొంబాయి.

బ్రాంచి ఆఫీసులు:-ఓరియంటల్ బిల్డింగ్సు, ఆర్మీనియన్ వీధి. జి.టి. మద్రాసు.
"గ్రేస్ విల్లా", స్టేషన్ రోడ్డు, గుంటూరు.

హిందూదేశములోని బలహీనజనులకు

ఒక సుప్రసిద్ధ డాక్టరు సలహా

ఇండియాలోని జనులు ఇతర దేశీయులకంటె, బలహీనత, ధాతుపుష్టి లోపించుట మొదలగు వ్యాధులచే మిగుల బాధపడుచున్నారు. వ్యాపారులు తమ ప్రకటనలచే జనులను ఆకర్షించి తమ మందులచే వారి ఆరోగ్యమును పోగొట్టెదరు.

ఇటువంటి ప్రకటనలను చూచి, మీ ఆరోగ్యమును ధనమును పోగొట్టుకొనకుడు. హిందువులయొక్క బలహీనత మొదలగు వ్యాధులనుపోగొట్టి, ధాతుపుష్టి కలిగించుటకు, ఆయుర్వేద యునాని వైద్యనిపుణులు ఒక అమూల్యమైనమందును కనిపెట్టిరి.

ఈ మందును ఉపయోగించుటవలన నేలకొలది మంది కోలుపోయిన యౌవనమును మరల పొంది సుఖజీవనము గడుపుచున్నారు. ఇదివరకు డాంబిక ప్రకటనలమూలముగ ధనము ఆరోగ్యము పోగొట్టుకొన్నవారు యిప్పుడైనను ఆరోగ్యమును సంపాదించి సుఖజీవనము చేయుడు.

ఏడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

ఏడుదినములలో యౌవనవీర్యశక్తులను పొందుట ఒక వింతయైన విషయము. అయితే యీకాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినమునుండి మీలో క్రొత్త బలము కలిగినట్లు తెలియును. ఏడవదినము పరిపూర్ణారోగ్యమును బలమునుపొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి సేవించుటకు మరొకటి పైపూతకు. యీరెండు మందులపేరు "రేజూవిన్".

ఈ మందును మొట్టమొదట సేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి కలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు వీర్యశక్తి బలము చేకూరును.

పై మందులకు యింకను అనేకవిధములైన గొప్పగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీనిని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. "మా "రేజూవిన్" ఒకవారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదువాపసు చేసెదము" అని గ్యారంటీ యిచ్చెదము.

ఏడురోజుల మందువెల రూ. 5/- తపాలాచార్జి రు 0-8-0 ప్రత్యేకం.

మరా:—ఆహారనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.

Address:
The Manager,
AKSIRI DWAKHANA (A.P.M) KALANMAHAL, P.B.41, DELHI.

గర్భినోల్ (రిజిష్టర్డు)

గర్భాశయ సంబంధమైన జబ్బుల కన్నిటికి శ్రేష్ఠమైన ఔషధము. వేలకొలది డాక్టర్లకును, వ్యాధిగ్రస్థులకును తృప్తిగలిగించినది. ఒకసారి ఉపయోగించినచో దీనిగుణమును తెలుసుకొందురు. కెమిస్టు లందరివద్ద దొరకును.

విజయ ఫార్మసీ, తిరుచూరు.
VIJAYA PHARMACY, TRICHUR.

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

నం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండార్ వీధి, తెప్పకుళం.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.